


- ఈ పథకంతో దళారుల దోపిడీకి కళ్లెం
- మా సంకల్పమే...... మా బలం....
- ప్రజల ఆశీస్సులు ఉంటే పదేళ్లు మనదే
- త్వరలో రైతు భరోసా పూర్తి చేస్తాం
- వరి వేస్తే... ఉరి.... అన్న సన్నాసి కెసిఆర్
- హుజూర్ నగర్ కు అగ్రికల్చర్ కళాశాల మంజూరు
- కోదాడకు నవోదయ విద్యాలయం మంజూరు
- 2 లక్షల 96వేల మందికి రుణమాఫీ చేశాం


నల్లగొండ వార్త







నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 31, మార్చి 2025 16 పేజీలు




# సన్న బియ్యం పథకం..

# చారిత్రాత్మక ఘట్టం

## పేదవాళ్లకు పట్టెడన్నం పెట్టడమే ప్రభుత్వ లక్ష్యం : సీఎం రేవంత్‌రెడ్డి

దేశ చరిత్రలోనే సన్న బియ్యం పథకం ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం అభ్యంతం ఉద్వేగం...... ఉత్తేజం.... మధ్య ప్రజల కేరింతలు హర్షద్వానాల మధ్య కొనసాగింది. ఉగాది పండుగ రోజు పేదవాళ్లకు సన్న బియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని హుజూర్నగర్ కేంద్రంగా ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ పథకం పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కృషితో సుదీర్ఘంగా చర్చించి పేదలకు సన్నబియ్యం అందించాలన్న పట్టుదలతో ఈరోజు ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పేందుకు గర్వంగా ఉందన్నారు. సన్న బియ్యం పథకం అమలుతో మిల్లర్లు నిర్వహించి మాఫియా.... దళారుల దోపిడీకి కళ్లెం వేసినట్లు అవుతుంది అన్నారు. దేశంలోనే సన్న బియ్యం అధికంగా పండించే రాష్ట్రంగా అగ్రగామిగా తెలంగాణ నిలిచిందని తెలిపారు.

హుజూర్నగర్ (గరిడేపల్లి), హుజూర్నగర్ రూరల్, మార్చి 30, ప్రభాతవార్త :

ఈ ప్రాంత రైతులు పండించిన ధాన్యం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కోట్ల మంది ప్రజలకు పట్టెడు అన్నాన్ని అందించే అవకాశం లభించిందన్నారు. ఈ గొప్పతనం అంతా ఈ ప్రాంత రైతులకి దక్కుతుందన్నారు. మా సంకల్పమే మా బలమని ప్రజల ఆశీస్సులు ఉంటే పదేళ్లు రాజ్యం మనదేనని అన్నారు. కృష్ణపట్టే ప్రాంతం ఉమ్మడి నల్లగొండ జిల్లా పోరాటాల ఖిల్లా గా పేరు ఉందని తెలంగాణ రాష్ట్రంలో ఈ ప్రాంతానికి ఒక చరిత్ర ఉందని ఆయన గుర్తు చేశారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, బొమ్మగాని ధర్మ బిక్షం, రావి నారాయణరెడ్డి లాంటి మహానుభావులు ఎంతోమంది భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల బానిస సంకెళ్ల విముక్తి కోసం అనేక పోరాటాలు చేసిన గడ్డ ఈ నల్లగొండ జిల్లా అని ఆయన పోరాటయోధులందరినీ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

16వ పేజీలో..





వివరాలు లోపలి పేజీల్లో..

## ఘనంగా ఉగాది సంబురాలు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన భక్తులు



# సన్న బియ్యం పంపిణీ పట్టని బిజెపి



2 లో..

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

కేంద్రంలో బిజెపి పుష్కరకాలంగా పరిపాలన కొనసాగిస్తూ సన్న బియ్యం పంపిణీ చేయాలని ఆలోచన చేయకపోగా అమలు చేస్తున్న కాంగ్రెస్పై విమర్శలు చేయటం ఎంత మేరకు సమంజసమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఆదివారము సూర్యాపేటలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

- ఆహార భద్రత చట్టం తెచ్చింది కాంగ్రెస్
- సబ్సిడీలు ఎత్తివేసిన బిజెపి
- ప్రాజెక్టులు, చెరువులు నిర్మించింది
- కాంగ్రెస్ అవినీతిని పెంచిన బిజెపి
- మంత్రి బండి సంజయ్‌పై సీతక్క ఫైర్

# సన్న బియ్యం పంపిణీ పట్టని బిజెపి

(మొదటి పేజీ తరువాయి..)




రాష్ట్ర పర్యాటక కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఇంటికి వచ్చిన సందర్భంగా మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుంటే బిజెపికి మింగుడు పడటం లేదన్నారు. పథకాల అమలుతో పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే తట్టుకోలేక అనవసరపు విమర్శలు చేస్తున్నారన్నారు. సన్న బియ్యం పంపిణీకి సంబంధించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై సీతక్క ఫైర్ అయ్యారు. ఆహార భద్రత చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. కాంగ్రెస్ ఆహార భద్రత చట్టాన్ని పేద ప్రజల సంక్షేమ దృశ్య ప్రవేశపెట్టగా నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వము చర్యలు తీసుకుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పని దినాలను కూడా తగ్గించిన ఘనత కేంద్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గ్రామాల్లో వేసవిలో కూలీలకు పనులు కల్పించేందుకు గాను 2005 లో కాంగ్రెస్ ప్రభుత్వము ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఉపాధి పథకాన్ని ప్రవేశపెట్టిన విషయాన్ని సీతక్క గుర్తు చేశారు. ప్రస్తుతం ఉపాధి పథకాన్ని కూడా నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వము అడుగులు వేయడము సరైంది కాదన్నారు. 2014 వరకు 81 కోట్లు రేషన్ కార్డులు ఉండగా బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కోటిన్నర రేషన్ కార్డులు తగ్గించిందన్నారు. కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. చెరువులను కాంగ్రెస్ ప్రభుత్వమే నిర్మించిన విషయాన్ని గుర్తు చేస్తూ మిషన్ కాకతీయ ద్వారా పూడికలు తొలగించి చెరువులను బాగు చేశామని గత ప్రభుత్వము గొప్పలుగా చెప్పుకోవటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రాజెక్టులు, చెరువులు నిర్మాణం తోనే దేశంలో వ్యవసాయం రంగం అగ్ర భాగాన నిలిచిందన్నారు. సబ్సిడీలను ఎత్తివేసిన ఘనత కేంద్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. సమాచార హక్కు చట్టం అమలులో నిరక్ష్యం చేస్తున్నారన్నారు. ప్రశ్నించే గొంతుకులను నొక్కివేసే పనిగా కేంద్ర ప్రభుత్వము పెట్టుకుందన్నారు. సిబిఐ, ఈడీల శాఖల అధికారులను పంపి దాడులు చేయించి కేసులు బనాయించి నోరు విప్పకుండా కక్ష సాధింపు చర్యలకు కేంద్ర ప్రభుత్వము పాల్పడుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో గత ప్రభుత్వము చేసిన అవినీతి ప్రస్తుత ప్రాజెక్టు పరిస్థితి గమనిస్తే ఎంత అవినీతి జరిగిందో అర్థమవుతుందన్నారు. అయినప్పటికీ బిజెపి ప్రభుత్వము పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను మెచ్చుకోవాల్సింది పోయి స్వాగతించాల్సింది వదిలేసి విమర్శలు చేయటము ఎంత మేరకు సమంజసమన్నారు. కేంద్ర ప్రభుత్వము చేసిన అవినీతి కుంభకోణాలను సీతక్క వివరించారు. పంచవర్ష ప్రణాళికలను అమలు చేసి దేశం వివిధ రంగాల్లో అభివృద్ధి చెందేందుకు కాంగ్రెస్ ప్రభుత్వము కృషి చేసిన విషయము గుర్తు చేశారు. కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టులు తప్పితే కొత్తగా రాష్ట్రంలో నిర్మించిన ప్రాజెక్టులు లేవని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరించాల్సిన బిజెపి నాయకులు అక్కసుతో ఆరోపణలు చేయటము మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్‌లను ఉపేక్షించేది లేదు

**-అసాంఘీక కార్యకలపాలపై ప్రత్యేక నిఘా**

**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**-కాటారంలో కమాండ్ కంట్రోల్ రూంను ప్రారంభించిన మంత్రి**

**-పోలీసు అధికారులను అభినందించిన మంత్రి శ్రీధర్‌బాబు**

*కాటారం, మార్చి 30, ప్రభాతవార్త*





మాదకద్రవ్యాలు, బెట్టింగ్ యాప్‌లను ఉపేక్షించేది లేదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం కాటారం మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దాత సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూంను మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువతను పెడదోవ పట్టిస్తున్న మాదకద్రవ్యాలు, బెట్టింగ్ యాప్‌ల నియంత్రణపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తెలిపారు. మాదకద్రవ్యాలను ప్రోత్సహించే వారు ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదన్నారు. మాదకద్రవ్యాల నివారణకు ప్రభుత్వపరంగానే కాకుండా ప్రజల పరంగా తమవంతు బాధ్యత పోషించాలన్నారు. బెట్టింగ్ యాప్‌ల వల్ల అనేక మంది మోసపోయి ఆత్మహత్యలకు పాల్పడి వారి కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారన్నారు. బెట్టింగ్ యాప్‌లను కట్టడి చేయడంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందన్నారు. బెట్టింగ్ యాప్‌ల చేతిలో బలికావద్దని, పోలీస్, ఇతరత్రా శాఖల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మంథని నియోజకవర్గంలోని పోతారంలో ఓవ్యక్తి బెట్టింగ్ యాప్ భారినపడి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన తీవ్రంగా కలచివేసిందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు మరో కుటుంబంలో జరుగకుండా చర్యలు తీసుకుంటున్న మంత్రి శ్రీధర్ బాబు వెల్లడిం చారు. మాదకద్రవ్యాలను ఉపేక్షించబోమని వాటిని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్న కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సీసీ కెమెరాల ద్వారా నేరాలను ఇట్టే శోధించవచ్చని, మంథనిలో గట్టు వామన్‌రావు దంపతుల హత్య జరిగినప్పుడు సరైన ఆధారాలు లేకపోవడంతో అనేక మంది నిందితులు తప్పించుకున్నారని మంత్రి అన్నారు. ఇసుక లారీల ద్వారా ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలని, లేకపోతే పోలీసులు, రవాణా వాఖ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ పాలసీ ప్రకారం ఇసుక రవాణా కొనసాగుతుందని మంత్రి తెలిపారు. ఈప్రాంతంలో ప్రభుత్వ భూమి లేకపోవడంతో పరిశ్రమల ఏర్పాటుకు జాప్యం జరుగుతుందని అన్నారు. సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్‌ను ఏర్పాటు చేయడ పట్ల ఎస్పీ కిరణ్ ఖరే, డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, సీఐ ఈ.నాగార్జున రావు, ఎస్సై మ్యాక అభినవ్‌లను మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎస్సైలు శ్రీనివాస్, మహేందర్ కుమార్, నరేష్, పవన్, తమాషా రెడ్డి, రమేష్, గీతా రాథోడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా తెలిపారు. నెలరోజుల పాటు కఠినమైన నియమ నిష్టలతో, ఎంతో భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదర సోదరీమణులు ఉపవాసాన్ని కొనసాగిస్తారని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.నెలరోజుల ఉపవాస దీక్షల అనంతరం రంజాన్ పండుగని పురస్కరించుకొని ముస్లిం లు తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని కలెక్టర్ ఆకాక్షించారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్ష.**

**క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతన కలయికే రంజాన్**

**విశిష్ట ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ సత్య శారద**

*వరంగల్ కలెక్టరేట్ మార్చి 30 ప్రభాతవార్త:*



ఎంతో నిష్ఠతో.. భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు జరుపుకొనే పవిత్ర పండుగ రంజాన్ అని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ఆదివారం ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మతస్తులకు, జిల్లా ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అల్లాహ్ దీవెనలతో జిల్లా ప్రజలకు సుఖ, సంతోషాలు, సకల శుభాలు కలగాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షి ంచారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని ఆమె పేర్కొన్నారు. నెల రోజుల పాటు కఠోర దీక్షతో నిష్ఠగా అల్లాను ఆరాధిస్తూ అత్యంత క్రమ శిక్షణతో కూడిన ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని గుర్తు చేశారు. అల్లా కరుణ, దయ, కృపతో ముస్లిం సోదర, సోదరీమణులు రక్షణ పొందాలని, కుటుంబ సభ్యులతో పాటు ఆనందాల నడుమ రంజాన్ పర్వదినాన్ని సంతోషంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షి ంచారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ అందరూ సోదరభావంతో మెలగాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# రంజాన్ మాసం త్యాగం సహనానికి ప్రతీక

**అనుకుషాపూర్ లో ఉమాశంకర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు**

*కాటారం, మార్చి 30, ప్రభాతవార్త*

రంజాన్ మాసం త్యాగానికి సహనానికి ప్రతీ కానీ యూత్ కాంగ్రెస్ కాటారం మండల ప్రధాన కార్యదర్శి కర్క ఉమాశంకర్ అన్నారు. ఆదివారం కాటారం మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని కర్క ఉమాశంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసి, ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఇఫ్తార్ విందును కొనసాగించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సమాజంలో ఐక్యత, ప్రేమ, సౌబ్రత్రుత్వాన్ని పెంపొందించే మాసమే రంజాన్ మాసం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## కష్టకాలంలో తన వెంట నడిచిన కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా నేనుంటా

కుందూరు జయవీర్ రెడ్డి



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చి 30** నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీకి చెందిన యువజనకాంగ్రెస్ కార్యకర్త రోషన్ నిన్న జరిగిన బైక్ ప్రమాదంలో కాలు విరగడంతో మిర్యాలగూడ అపోలో రీచ్ హాస్పిటల్ లో ఆపరేషన్ నిమిత్తం జాయిన్ అయిన విషయం యూత్ కాంగ్రెస్ నాయకుడు పగడాల నాగరాజు,ఖాసిం ద్వారా తెలుసుకున్న నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ఈరోజు ఉదయం మిర్యాలగూడలోని అపోలో రీచ్ హాస్పిటల్ లో రోషన్ ను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు, అపోలో రీచ్ డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు,కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని తన వెంట నడిచిన కార్యకర్తలకి జానారెడ్డి కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు, ఆయన వెంట మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్), ఎమ్మెల్సీ శంకర్ నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు పగడాల నాగరాజు, ఉపేందర్ రెడ్డి,అనుముల మండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ కాసిం, శివ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిమ్ మైనారిటీ అసోసియేషన్,యూనిటీ ఆఫ్ ఉమ్మహ్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చి 30** నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలో రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం మైనారిటీ మరియు యూనిటీ ఆఫ్ ఉమ్మహ్ ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా ను అందించారు, పవిత్ర రంజాన్ మాసాన్ని ముగించుకుని రేపు జరుపుకోనున్న రంజాన్ పండుగను అందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్న ముఖ్య ఉద్దేశంతో పేద ముస్లీం మైనారిటీ లకు రంజాన్ తోఫాను మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ బిల్డింగ్(ఈ ఈ//25) నందు ఇరవై మందికి అందచేశారు, ఈ కార్య క్రమంలో ముస్లిం మైనారిటీ కమిటీ సభ్యులు సయ్యద్ షబ్బీం (ప్రెసిడెంట్) ఎస్.కె గౌస్ (వైస్ ప్రెసిడెంట్) ఎస్.కె అజ్గర్ (సెక్రటరీ) క్యాషియర్ రహమత్ అలి, ఎండి ముజ్జు,సుభాని, ఎండి గని,అన్వర్, హమీద్, ఖాసీం, భాష, చంటి, నాగూర్,ఆర్గనైజర్లు నసీర్, షరీఫ్, మరియు ముస్లిం మైనారిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పిఏపల్లి లో ఉగాది పంచాంగం

*పెద్ద అడిశర్లపల్లి, 30 మార్చి ప్రభాతవార్త:*

శ్రీ విశ్వ వసు నామ సంవత్సరం చైత్రమాసం వసంత ఋతువు ఉగాది పర్వదినం శుక్ల పాడ్యమి సందర్భంగా పీఏ పల్లి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో వేద పండితులు చేత పంచాంగ శ్రవణం నిర్వహించారు, కార్యక్రమంలో సూర్య హాస్పటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ తేరా సత్యనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ గొర్ల సైదమ్మ శ్రీనివాస్, గణపురం శంకర్, బొల్లిగొర్ల కొండల్, వంగాల శ్రీనివస్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు. మాజీ కౌన్సిలర్ హీ రే కార్ రమేష్ జి.

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చి 30*



ఆదివారం నాడు హుజూర్ నగర్ నియోజకవర్గంలోని మట్టపల్లి గ్రామానికి వస్తున్నటువంటి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా నందికొండ మున్సిపాలిటీలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ హిరేకార్ రమేష్ జి అన్నారు ఇలాంటి అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అరెస్టులతో భయపడేది లేదని అన్నారు 2009 నుండి 2014 వరకు మమ్మల్ని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టులుఅక్రమ కేసులతో నానా ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు అయినా కానీ భయపడకుండా తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో నిలబడ్డామని ఆయన అన్నారు మళ్ళీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాంక మళ్ళీ అదే పద్ధతిని కొనసాగిస్తుందని మండిపడ్డారు కెసిఆర్ ప్రభుత్వం వచ్చేవరకు ప్రజల తరఫున ఎలాంటి ఉద్యమాలు చేయడానికి అయినా నందికొండ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉంటుందని అన్నారు అరెస్ట్ చేసినవారిలో కాంపల్లి రామస్వామి పిట్ట సైదులు తదితరులు పాల్గొన్నారు

## ఉగాది పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

... ఎమ్మెల్యే జై వీర్



**హాలియా ప్రభాతవార్త మార్చి 30** తెలుగు సంవత్సరం అంతా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం క్యాంప్ కార్యాలయంలో కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు సంస్కృతికి అద్దం పడతాయని ప్రజలందరినీ ఏకతాటిపైకి తీసుకు వచ్చేది పండుగలు మాత్రమే అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైవీర్ ను కార్యకర్తలు ఘనంగా కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకుడు శాగం పెద్దిరెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్ కరెడ్ల నరసింహ జంపాల అరవింద్ చౌదరి రాజశేఖర్ పలువురు నాయకులు ఉన్నారు.

## ఘనంగా ఉగాది సంబరాలు

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 30** మహాత్మా గాంధీ యూనివర్సిటీ సైన్స్ కళాశాల ఎన్ఎస్‌యుఐ యునిట్ -4 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్యాంపు మూడవ రోజులో భాగంగా ఉగాది పర్వదినంను పురస్కరించుకుని అన్నేపర్థి గ్రామములోని ప్రభుత్వ పాఠశాల లోని సరస్వతీ దేవి ఆలయాన్ని శుభ్రపరిచి ప్రతేక పూజలు నిర్వహించి,యునిట్ ఆధ్వర్యంలో అమ్మవారికి చీరను సమర్పించారు. అనంతరం అక్కడే



ఉగాది పచ్చడి,పిండి వంటలు చేసుకొని గ్రామ పెద్దలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి వారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతి సంవత్సరంకు భిన్నంగా క్యాంపులో తోటి విద్యార్థులతో పాటు గ్రామ ప్రజలతో కలిసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉందని విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బొడ్డు వీరాస్వామి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొనడం జరిగింది.

## నేరాలు-దారుణాలు

## కాలువలో పడి వ్యక్తి గల్లంతు

*నిడమనూరు ప్రభాతవార్త మార్చి30*

నిడమనూరు మండలంలోని ముప్పారం గ్రామంలో తమిళనాడుకు చెందిన దీ. పచాయప్ప న్, వయసు 26 సంవత్సరాలు, అంబారసన్, విగ్నేష్, మరికొందరు వరి పంట కోత నిమిత్తం ఈనెల 17న వచ్చి ముప్పారం గ్రామంలో రూమ్ లో ఉంటూ వరి కోత పనికి వెళ్లేవారు. ఆదివారం (30032025) రోజున పని తరువాత మధ్యాహ్నం2.30 గంటల సమయంలో ముప్పారం గ్రామ సమీపంలోని వెంకటేశ్వర స్వామి ఎస్ ఎల్ బి సి లెఫ్ట్ కెనాల్ వద్దకు పోయి, విగ్నేష్ కట్టమీద ఉండగా డి డి పచ్చయప్ప న్, అంబా రసన్ లు మెట్లు దిగి బట్టలు విప్పి కాలువలో కాళ్లు చేతులు కదుకుండగా ప్రమాదవశాత్తు డిపచ్చాయప్ప న్ కాలుజారి కాలువలో పడగా అంబా రసన్ అతని కాపాడటానికి కాలువలు దూకగా ఇద్దరు కొంత దూరం పోగా వచ్చాయప్ప న్ కాలు మధ్యలోకి పోగా అంబా రసన్ కాలువ కట్టపైకి వచ్చి తాను విజ్ఞేషులు కాపాడే ప్రయత్నంలోనే డి. వచ్చాయప్ప న్ కాలువ నీటిలో మునిగి కొట్టుకొని పోయినాడు.వారిలో ఒకరై న అజిత్ దరఖాస్తు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోపాల్ రావు తెలిపారు.

## లారీ ఢీకొట్టడంతో మహిళ మృతి

*కోదాడ, మార్చి 30, ప్రభాతవార్త:*

వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టడంతో ఒక మహిళ మృతి చెందిన సంఘటన ఆదివారం పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామానికి చెందిన పోతురాజు సత్యవతి 37 శనివారం రాత్రి సూర్యాపేట రోడ్డులోని లారీ ఆఫీస్ సమీపంలో తన స్వగ్రామం వెళ్లేందుకు నిలబడగా కోమర బండ వైపు నుండి పట్టణంలోకి వస్తున్న లారీ వేగంతో జాగ్రత్తగా సదరు మహిళను ఢీకొట్టడంతో తీవ్రగాయాల పాలైనట్లు తెలిపారు. మెరుగైన చికిత్స కోసం సూర్యాపేటకు తరలించగా మృతి చెందినట్లు తెలిపారు మృతురాలి భర్త చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు.

## చదువుతో ఉన్నత స్థితికి సాధ్యం. డాక్టర్ వల్లూరి మురళీకృష్ణ.

*నిడమనూరు ప్రభాతవార్త మార్చి 30.*



మండలంలోని బంకాపురం గ్రామంలో ఆదివారం అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో డాక్టర్ మురళీకృష్ణ సౌజన్యంతో ఏర్పాటుచేసిన 250000/ రూపాయలు పిలువగల జిమ్ పరికరాలు, జారుడు బండ ప్రారంభించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఈ స్థితికి వచ్చామని ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి విద్యార్థుల సంక్షేమానికి ఎంతకైనా ఖర్చు చేయడానికి నిజంగా ఉన్నా నని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని సూచించారు. జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిప్రోలు యాదగిరి మాటాడుతూ ఈ పరికరాలను జిమ్మును ఉపయోగించుకోవాలని అన్నారు ఫౌండేషన్ కు చిట్టి ప్రోలు యాదగిరి లక్ష రూపాయలు సహాయం అందించగా, మురళీకృష్ణ గ్రామానికి ఫ్రీజర్ ఇస్తానని హామీ ఇచ్చారు. పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఫౌండేషన్ చైర్మన్ బాల కృష్ణను అభినందించారు. అనంతరం షటిల్, వాలీబాల్ కోర్టు లను ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ, చిన్న వెంకటేశ్వర్లు, రాయ పాటి పేరయ్య పాంపాటి యాదగిరి , రమేష్, రాజు, రామారావు, సుధేశ్వరరావు, గుండా లింగయ్య బండారు రామయ్య శ్రీనివాస్, సత్యనారాయణ రాంబాబు, నరేష్ పాల్గొన్నారు.

కోదాడ

# కవి సమ్మేళనాలు సాహిత్యాబిరుచిని పెంపొందిస్తాయి

**కోదాడ, మార్చి 30, ప్రభాతవార్త:**
కవి సమ్మేళనాలు సాహిత్యాభిరుచిని పెంపొందిస్తాయని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు అన్నారు. ఆదివారం ఉగాది సందర్భంగా స్థానిక శ్రీ గుంటి రఘు నాథస్వామి ఆలయం లో ఏర్పాటు చేసిన సంగీత, సాహిత్య ఉగాది కవి సమ్మేళనం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కవుల భావాలు కవితల రూపం లో సమాజాన్ని చైతన్య పరుస్తాయన్నారు. విశ్వావసు నామ సంవత్సరం ప్రజలకు సౌభాగ్యాలు తేవాలన్నారు. ప్రతి ఏడాది



శ్రీ గుంటి రఘు నాథస్వామి ఆలయ కమిటి వారు కవి సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమన్నారు. కాగా 30మంది కవులు కవితలు వినిపించి అలరించారు. అనంతరం ఆలయ కమిటి ఆధ్వర్యం లో కవులను శాలువాలతో సన్మానించారు. సాహితీ వేత్త విశ్రాంత అధ్యాపకులు మంత్రి ప్రగడ భరతారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గుడుగుంట్ల రంగయ్య, కవి సమ్మేళన కన్వీనర్ సేకు శ్రీనివాసరావు, కోదాడ రచయితల సంఘం అధ్యక్షులు పుప్పాల కృష్ణమూర్తి, కిట్స్ కళాశాల డైరెక్టర్ సిచ్ నాగార్జున రావు, ఆలయ కమిటీ సభ్యులు వేనెపల్లి శ్రీనివాసరావు, కొమరగిరి రంగారావు, ఆలయ పూజారి నల్లాన్ చక్రవర్తుల రాఘవాచార్యులు, జి ఎల్, కవులు, భక్తులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీకి ఏర్పాట్లు

**నడిగూడెం, మార్చి 30, ప్రభాతవార్త:**
నేడు మండలంలో చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీకి అధికారులు ఏర్పాటు చేశారు. తాసిల్దార్ సరిత సిబ్బంది ఈ మేరకు డీలర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఒక్కొక్కరికి 6 కేజీల సన్న బియ్యం అందజేయనున్నారు. మండలంలోని 15 గ్రామాలలో ఉన్న చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం తెల్లకార్డులు కలిగిన వారు అందుకోనున్నారు. ఆదివారం హుజూర్నగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన నేపథ్యంలో నేడు చౌక ధరల దుకాణాల ద్వారా పేదలకు అందజేయనున్నారు. అధికారులు అన్ని ఏర్పాటు చేశారు. పండుగ వాతావరణం లో బియ్యాన్ని పంపిణీ చేయాలని ఆదేశించారు. రేషన్ షాపుల వద్ద మామిడి తోరణాలను ఏర్పాటు చేసి పండుగ వాతావరణం లో ప్రజలకు బియ్యం అందించేలా డీలర్లు చర్యలు తీసుకోవాలని కోరారు.

## సీఎం రేవంత్ సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**అనంతగిరి మార్చి 30 ప్రభాత వార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రారంభించనున్న రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తున్న సందర్భంగా హుజూర్ నగర్ లో ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభకు అనంతగిరి మండలంలోని అన్ని గ్రామాల నుండి 60 బసుల్లో వివిధ వాహనాల్లో సుమారు3వేల మందికి పైగా కాంగ్రెస్ శ్రేణులు స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పిలుపుమేరకు మండల పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్య నాయకులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



**మునగాల మార్చి 30 ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని సాయి గాయత్రి విద్యాలయ లో పాఠశాల 4 వ వార్షికోత్సవ వేడుకలు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి పిడతల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాల దశలోనే విద్యార్థులు వార్షికోత్సవ వేడుకల సందర్భంగా చక్కటి సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వారికి ఎంతగానో ఆహ్లాదాన్ని పంచుతూ వారిలో ఉన్న సాంస్కృతిక సృజనాత్మకతను బయటకు తీసేందుకు ఉపయోగపడుతుందన్నారు, విద్యార్థులు భవిష్యత్తులో మరెన్నో విజయాలను సాధించాలన్నారు. భవిష్యత్తులో విలువలతో కూడిన విద్యను అందించాలని ఆయన కోరారు. విద్యార్థులు ఈ సందర్భంగా సాంస్కృతి కార్యక్రమంలో ప్రదర్శించిన తీరు చూపర్లకు కనువిందు చేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ అర్వపల్లి ఉషారాణి ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్, ఏవో ప్రభాకర్ రెడ్డి, నాదెళ్ల. గోపాలరావు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో బిఆర్ఎస్ ఉద్యమాన్ని ఆపలేరు

**అనంతగిరి మార్చి 30 ప్రభాత వార్త:**



రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్బంధ పాలన కొనసాగిస్తుందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ లో ఏర్పాటుచేసిన సభకు సిఎం రేవంత్ రెడ్డి హాజరవుతున్న నేపథ్యంలో బిఆర్ఎస్ మండల నాయకులు పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నల్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సన్న బయ్యం పంపిణీ చేస్తే బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కొత్తవారికి రేషన్ కార్డులు మంజూరు చేయకుండా ప్రశించిన వారిని అరెస్టు చేయడం అప్రజాస్వామికం అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఏవీ సక్రమంగా అమలు చేయడం లేదని అన్నారు. మహిళలు, రైతులు, యువకులు, నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కారుకు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. అరెస్టులతో ఉద్యమాలను, వ్యతిరేకతను ఆపలేరని అన్నారు. అరెస్టు అయిన వారిలో నాయకులు భూక్య బోసు, పూర్ణచంద్రరావు, ఏడుకొండలు తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు



**అనంతగిరి మార్చి 30 ప్రభాత వార్త:**
నూతన తెలుగు సంవత్సరాధి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోనీ తెలంగాణ శబరిమల శ్రీ అయ్యప్ప సన్నిధిలో భక్తులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరము పండితులచే పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ కొండపల్లి వాసు, ఐతనబోయిన వెంకటేశ్వర్లు, ఈదుల యాదగిరి, గాదం శ్రీను, దండు రమేష్, గరిడేపల్లి ఉపేందర్, రామకృష్ణా చార్యులు, నందా చార్యులు తదితర పాల్గొన్నారు

## ఘనంగా ఉగాది పండుగ వేడుకలు

**మునగాల మార్చి 30 ప్రభాతవార్త**



మునగాల మండల కేంద్రంలో మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉగాది పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు నూతన సంవత్సరాది ఉగాది ని గ్రామ గ్రామాన సందడి వాతావరణం నెలకొన్నది. ఉగాది సందర్భంగా రైతులు గోమాతలను పూజించడం జరిగింది. మండల కేంద్రంలోని రామాలయంలో పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని వారణాసి. కిషోర్ శర్మ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరాది పలు రాశులకు కలిగేటటువంటి సత్ఫలితాలు తెలిపారు. వాతావరణ మార్పులు ఆదాయ వ్యయాలు రాశుల వారీగా వివరించారు . ఈ కార్యక్రమంలో దేవినేని. సీతారామయ్య , దేవరం. వెంకటరెడ్డి, వంగవీటి. గురుమూర్తి, పివిడి ప్రసాద్, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి ,ఎలక. ప్రతాపరెడ్డి, బోనాల. వెంకటప్పయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

**నడిగూడెం, మార్చి 30, ప్రభాత వార్త:**
మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో ఆదివారం ఉగాది పర్వదిన వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయాన్నే తలంటు స్థానాలను గురించి గృహాల గుమ్మాలకు మామిడి తోరణాలను కట్టి అలంకరణ చేశారు. షడ్రుచులతో ఉగాది పచ్చడిని తయారు చేసుకుని సేవించారు. నడిగూడెం, సిరిపురం, రత్నవరం, శ్రీరంగాపురం, బృందావనపురం, వేణుగోపాలపురం, కాగిత రామచంద్రపురం తదితర గ్రామాల్లోని శ్రీ కోదండ రామస్వామి, ఆంజనేయ స్వామి, శ్రీ షిరిడి సాయిబాబా మందిరాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలను సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. పంచాంగ శ్రవణాన్ని నిర్వహించారు. నూతన తెలుగు సంవత్సరంలో జాతక చక్రాలు ఎలా ఉన్నాయో ఆదాయం ఖర్చు తదితర అంశాలను వేద పండితులైన ఆలయాల అర్చకులను అడిగి తెలుసుకున్నారు. నూతన సంవత్సరంలో వ్యవసాయం ఎలా ఉంటుంది వర్షాలు మంచిగా పడతాయా పంటలు మంచిగా పండుతాయా తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, రాజశేఖర్ శర్మ, లక్షీ ్మ నరసింహా చార్యులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. భక్తులు తమ రాశి ఫలాలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక పూజలు అనంతరం తీర్థప్రసాదాలు వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## వెండి తమలపాకుల బహూకరణ



**నడిగూడెం, మార్చి 30, ప్రభాతవార్త:**
నడిగూడెం మండలం శ్రీరంగాపురం లో వేంచేసియున్న అభయాంజనేయ స్వామి ఆలయానికి ఖమ్మం జిల్లా , నేలకొండపల్లి మండలం చెన్నారం కు చెందిన కందిమల్ల నాగేశ్వరరావు, కృష్ణవేణి ,దంపతులు , ఆంజనేయస్వామి కి వెండి తమలపాకుల దండ ఆదివారం బహుకరించారు. ఈ సందర్భంగా దాతలను దేవస్థానం కమిటీ చైర్మన్ అల్లు ప్రసాద్, కమిటీ సభ్యులు, ఉప్పలయ్య, సత్యనారాయణ, పుల్లయ్య, మంగయ్య, వీరబాబు, సైదులు, గోవిందు, రహీముద్దీన్ యాదగిరి ,హుస్సేన్ , రంగయ్య, తదితరులు సన్మానించారు. దాతలు ముందుకు వచ్చి అలా అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీనివాస్, గ్రామ పెద్దలు లింగయ్య, ప్రవీణ్ కుమార్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభకు తరలిన జనం



**నడిగూడెం, మార్చి 30, ప్రభాత వార్త :**
హుజూర్నగర్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటుచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు మండలం నుండి ఆదివారం భారీగా జనం తరలి వెళ్లారు. గ్రామానికి ఒకటి రెండు వాహనాలను ఏర్పాటు చేసుకొని సభకు వెళ్లారు. ఆర్టీసీ బస్సులను కూడా ఏర్పాటు చేశారు. మండలంలోని 15 గ్రామాల నుండి ప్రజలు, పార్టీ శ్రేణులు వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ హరిషన్ కు రాష్ట్రస్థాయి బహుమతి

రామన్నపేట, మార్చి 30 (ప్రభాతవార్త)

పద్మశ్రీ డాక్టర్ కూరెళ్ళ విట్టలాచార్య స్థాపించిన అక్షర కళాభారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ 31వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది సంబరాల కార్యక్రమాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నేల తల్లిని కాపాడుదాం, సహజ వనరులను సంరక్షి ంచుకుందాం అని అంశంపై ఏర్పాటుచేసిన పద్య వచన కవితా పోటీలలో మండల కేంద్రానికి చెందిన కవి, ఉపాధ్యాయుడు పాల్వంచ హరికిషన్ రచించిన శ్రీ విశ్వావసులలోనైనా... అనే వచన కవితకు రాష్ట్రస్థాయిలో చతుర్థ బహుమతి లభించింది. రాజీవ్ గాంధీ విజ్ఞాన విశ్వవిద్యాలయం, బాసర ట్రిబుల్ ఐటీ ఉపకులపతి అలిసేరు గోవర్ధన్



చేతులమీదుగా ఆదివారం ఈ బహుమతిని అందుకున్నట్లు హరికిషన్ తెలిపారు. అనంతరం క్షణం కళాభారతి సంస్థ అధ్యక్షులు మోటే సత్తయ్య, ప్రధాన కార్యదర్శి బడుగు శ్రీరాములు, డాక్టర్ బండారు సుజాత శేఖర్, కానుగుల వెంకటయ్య, గట్టు రవి అభినందించారు.




## పాల్వంచ హరిషన్ కు రాష్ట్రస్థాయి బహుమతి

రామన్నపేట, మార్చి 30 (ప్రభాతవార్త)



పద్మశ్రీ డాక్టర్ కూరెళ్ళ విట్టలాచార్య స్థాపించిన అక్షర కళాభారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ 31వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది సంబరాల కార్యక్రమాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నేల తల్లిని కాపాడుదాం, సహజ వనరులను సంరక్షి ంచుకుందాం అని అంశంపై ఏర్పాటుచేసిన పద్య వచన కవితా పోటీలలో మండల కేంద్రానికి చెందిన కవి, ఉపాధ్యాయుడు పాల్వంచ హరికిషన్ రచించిన శ్రీ విశ్వావసులలోనైనా... అనే వచన కవితకు రాష్ట్రస్థాయిలో చతుర్థ బహుమతి లభించింది. రాజీవ్ గాంధీ విజ్ఞాన విశ్వవిద్యాలయం, బాసర ట్రిబుల్ ఐటీ ఉపకులపతి అలిసేరు గోవర్ధన్ చేతులమీదుగా ఆదివారం ఈ బహుమతిని అందుకున్నట్లు హరికిషన్ తెలిపారు. అనంతరం క్షణం కళాభారతి సంస్థ అధ్యక్షులు మోటే సత్తయ్య, ప్రధాన కార్యదర్శి బడుగు శ్రీరాములు, డాక్టర్ బండారు సుజాత శేఖర్, కానుగుల వెంకటయ్య, గట్టు రవి అభినందించారు.

## ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు

చౌటుప్పల్, మార్చి 30 (ప్రభాతవార్త)

చౌటుప్పల్‌లోని లక్కారంలోని 7వ వార్డులోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దేవాలయ పురోహితులు రాచకొండ భాస్కరాచార్య పంచాంగ పఠనం గావించారు. అనంతరం హుండీ లెక్కింపు నిర్వహించారు. హుండీ ఆదాయం రూ.25,536లు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మునుకుంట్ల మల్లేశంగౌడ్, మాజీ సర్పంచ్ పాశం సంజయ్‌బాబు, ఆకుల ధణ్ణయ్య, లందగిరి బీమయ్య, లందగిరి వెంకటేశం, కానుగు శేఖర్, కుడుముల బస్వారెడ్డి, మన్నె శంకర్, మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, దుబ్బాక శ్రీనివాస్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, ఆకుల



ఇంద్రసేనారెడ్డి, దుబ్బాక ఆకాష్‌రెడ్డి, లందగిరి ఆరుణ్‌కుమార్, కానుగు శంకర్, కానుగు ప్రవీణ్, కానుగు సతీష్, పెద్దిరెడ్డి శ్రీను, పరసనబోయిన సతీష్, మన్నెం నర్సింహా, నారగోని శంకర్, సాయి, మల్లికార్జున్, శివకుమార్, కానుగు అఖిల్ బత్తుల సత్తయ్య తదితరులున్నారు.

## నూతన దస్త్ర పూజలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

సూర్యాపేట జిల్లా కేంద్రంలో 1995లో ప్రతిష్ఠ అయిన సంతోషిమాత అమ్మవారు భక్తుల కోరిన కోరికలు తీరుస్తూ నీరాజనాలు అందుకుంటుందని శ్రీ సంతోషి మాత దేవాలయ ప్రధాన కార్యదర్శి బ్రాహ్మండ్లపల్లిమురళీధర్ తెలిపారు. ఆదివారం నూతన సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని దేవాలయంలో నూతన దస్త్ర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సంతోషిమాత దేవాలయాన్ని భక్తుల సహకారంతో మరింత అభివృద్ధి చేస్తూ సేవలు అందిస్తామని తెలిపారు. సూర్యాపేట నుండి కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుండి కూడా భక్తులు అమ్మవారిని దర్శించుకుంటూ తరిస్తున్నారని తెలిపారు. అంతకుముందు దేవాలయ ప్రధాన అర్చకులు శివరామకృష్ణ శర్మ, సహాయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషి మాత దేవాలయం అధ్యక్షులు నూక వెంకటేశం గుప్త, కోశాధికారి



పాలవరపు రామమూర్తి, అకౌంట్స్ నిర్వాహకులు కొత్త మల్లికార్జున్, కమిటీ పబ్బా ప్రకాశరావు, బెలిదే అశోక్, బోనగిరి విజయకుమార్, తాళ్లపల్లి రామయ్య, బ్రాహ్మణపల్లి సంతోష్ కుమార్, బ్రాహ్మణపల్లి దేవి దత్తు, గోపారపు రాజు, మహంకాళి ఉపేందర్ ,చింతా వెంకన్న, బచ్చు పురుషోత్తం, జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఏడు పిల్లలకు జన్మనిచ్చిన మేక

మద్దిరాల/ మార్చి 30: ప్రభాతవార్త:



మేకలు మూడు పిల్లలు నాలుగు పిల్లలు పుట్టడం సూచం కానీ ఏకంగా ఒకే కాన్పులో ఏడు పిల్లలకు జన్మనిచ్చిన మేక సంఘటన మండల పరిధిలోని గుట్టకాడి తండ ఆవాస సాములు తండా గ్రామానికి చెందిన భానుతు రమేష్ తండ్రి సాములు సాధుకున్న మేకకు ఉగాది రోజు జరిగింది రైతు తెలిపిన వివరాల ప్రకారం తాను మూడు సంవత్సరాల నుండి ఈ మేకను సాధుకుంటున్నాను మొదటి ఈతలో మూడు పిల్లలు రెండవ ఇతలో ఐదు పిల్లలు మూడవ ఇతలో ఏకంగా ఏడు పిల్లలు జన్మించడం అది ఉగాది రోజు జన్మించడం మాఇంటికి లక్ష్మి వచ్చింది అని సంతోషం వ్యక్తం చేశారు. ఒక్కటి పోతు పిల్ల ఆరు మరకపిల్లలు మొత్తం ఏడు మేకపిల్లలు ఆరోగ్యం ఉన్నాయిని తెలిపారు.

## ఘనంగా ఉగాది సంబరాలు

అడ్డగూడూరు,మార్చి 30 (ప్రభాతవార్త:

విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలకు మేలు జరగాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆకాంక్షి ంచారు. ఆదివారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని చౌల్లరామారం గ్రామపంచాయతీ ఆవరణంలో ఏర్పాటు చేసిన పంచాంగశ్రవణంలో గ్రామస్తులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, సోమయ్య, భాస్కర్ రెడ్డి, మల్లారెడ్డి, వీరయ్య, యాదయ్య, రామయ్య, రామచంద్రరెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

...తుంగతుర్తి మార్చి 30 ప్రభాతవార్త



తెలుగువారికి విశ్వా వసు నామ సంవత్సరాది ఉగాది పండుగను ఆదివారం మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. తెలుగు విశ్వావసు నామ సంవత్సరానికి ప్రజలు పెద్ద ఎత్తున ఘనంగా స్వాగతం పలికారు. తమ తమ ఇళ్లలోనే ద్వారాలకు మామిడి తోరణాలు కట్టారు ప్రతి ఒక్కరూ కొత్త దుస్తులు ధరించి ఉగాది పచ్చడి నీ స్వీకరించి ఇంటిల్లిపాది ఆలయాలకు వెళ్లి భగవంతుడిని కొలిచారు మండలంలో వివిధ దేవాలయాల్లో పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం పంచాంగం శ్రవణం నిర్వహించారు పిండి వంటలు షడ్రుచుల ఉగాది పచ్చడితో ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం నెలకొంది కొత్త సంవత్సరంలో చేపట్టబోయే కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని ఆకాంక్షి స్తూ నూతన వస్తు వాహనాలకు పూజలు చేశారు దేవాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఈ మేరకు మండల కేంద్రంలో శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయం లో ప్రధాన అర్చకులు కాటూరి రామాచార్యులు శేషు శర్మ పంచాంగ శ్రవణాన్ని వినిపించారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు పీఏసీఎస్ చైర్మన్ కు ఆహ్వానం పలికిన నాయకులు

బీబీనగర్, మార్చి 30 (ప్రభాతవార్త:


తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98 వ జయంతి సందర్భంగా ఏప్రిల్ 3 వ తేదీన బీబీనగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రావాలని కోరుతూ పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి కి ఆదివారం విగ్రహ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య విగ్రహ కమిటీ చైర్మన్ సోమ రమేష్ కురుమ, ముఖ్య



సలహాదారులు జాన సత్యనారాయణ కురుమ, ప్రధాన కార్యదర్శి గూదే శ్రీశైలం కురుమ, మండల కురుమ సంఘం అధ్యక్షుడు సోమ ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1లో 61వ ర్యాంక్ సాధించిన సాల్వేరు సాయి

రామన్నపేట, మార్చి 30 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ అత్యున్నత స్థాయి గ్రూపు 1 ఉద్యోగాలకు సంబంధించిన పరీక్ష ఫలితాలు ఆదివారం విడుదల చేశారు. గ్రూప్ వన్ ఫలితాలలో రామన్నపేట పట్టణానికి చెందిన సాల్వేరు సత్యనారాయణ కుమారుడు సాల్వేరు సాయిచరణ్ 61వ (ఎం జెడ్ 2)ర్యాంకు సాధించారు. సాయిచరణ్ కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఏసిక్ (కార్మిక రాజ్య బీమా సంస్థ) లో సోషల్ సెక్యూరిటీ ఆఫీసర్ (ఇన్స్పెక్టర్) గా 6 సంవత్సరాలుగా పని చేస్తూ, గత అక్టోబర్ లో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిన డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ గెజిటెడ్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు సాధించారు. ప్రస్తుతం గ్రూప్ 1 లో 61 వ ర్యాంక్ సాధించి రాష్ట్ర అత్యున్నత స్థాయి ఉద్యోగాన్ని సాధించారు. దీనితో మొత్తం 10 ప్రభుత్వ పోస్టులు సాధించిన ఘనత సాల్వేరు సాయిచరణ్ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా చరణ్ తల్లిదండ్రులు,మిత్రులు, బంధువులు అభినందనలు తెలియజేశారు.

## జర్నలిస్టుల సమస్యల సాధనకు ఐక్యంగా సాగాలి

... బొమ్మరబోయిన వెంకన్న

**చండూరు,30మార్చి,ప్రభాతవార్త:** జర్నలిస్టులు తమ సమస్యల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలని టియు డబ్ల్యూజె ఐజెయు జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న అన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆ సంఘం నాయకులు ఆదివారం చండూరులో ఆయనను కలిసి పండుగ శుభా కాంక్షలు తెలుపుతూ పంచాంగం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు ఒకరికొకరు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి అంతా ఐకమత్యంగా పని చేయాలని నిర్ణయించారు. ఈ కార్య క్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కేసాని శ్రీధర్‌రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ ఉపాధ్య



క్షుడు ఎరుకల వంశీకృష్ణ, టియు డబ్ల్యూజె ఐజెయు నియోజకవర్గ ఉపాధ్య క్షుడు సంగెపు మల్లేష్, కోశాధికారి సంగెపు మల్లిఖార్జున్, సహాయ కార్యదర్శి కర్నాటి వెంకటేశం, గంట శ్రీను, మాదగోని శ్రీను, ఆడెపు శంకర్, పోకూరి జయకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




## హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రం

....ప్రారంభించిన చైర్మన్ కోడాలి వెంకట్‌రెడ్డి



**మర్రిగూడ,30మార్చి,ప్రభాతవార్త:** గత 17 సంవత్సరాలుగా నిరవధికంగా మండలంలో ప్రధాన కూడలిలో వేసవి చలివేంద్ర కేంద్రాలను ప్రారంభిస్తూ అదుర్స్ అనిపించుకుంటున్న హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ కొడాలి వెంకట్‌రెడ్డిని పలువురు రహదారి ప్రయాణికులు అభినందిస్తున్నారు. ఇందులో భాగంగా ఉగాదిని పురస్కరించుకొని మర్రిగూడ మండలం వట్టిపల్లి చౌరస్తాలో ఆదివారం చలివేంద్రం కేంద్రాన్ని ప్రారంభించి మరింత మండల ప్రజలకు చేరువయ్యారు. ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, ప్రైవేటు ప్రధాన కూడళ్లలో తనవంతు సహాయంగా గత కొన్నేళ్లుగా చలివేంద్ర కేంద్రాలను ప్రారంభించి ప్రయాణికులకు ఎంతో దోహదపడుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతర ప్రక్రియగా కొనసాగించబడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అనుసంధానంగా ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి పదవులు లేకున్నా ప్రజా సేవలో వెనుకడుగు వేయని కోడాలి వెంకట్‌రెడ్డిని మర్రిగూడ మండల ప్రజలు అభినందిస్తున్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

*చింతపల్లి,30మార్చి,ప్రభాతవార్త:*



మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని ఉజ్జిని యుగేందర్‌రావు అన్నారు. పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా ఆదివారం గడియ గౌరారం గ్రామంలో ఆయన ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు నిర్వహించారు. ముందుగా ముస్లిం సోదరులతో కలిసి ఉపవాసదీక్ష విరమణ ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజల్లో సమానత్వం నింపే ఇఫ్తార్‌విందును తాను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉజ్జిని నరేందర్‌రావు( పోస్ఆఫీస్), వరికుప్పల వెంకట్రాములు, రాజశేఖర్, పాపయ్య, శివ, రమేష్, నరేష్, నవీన్, మస్తాన్, రహీం, జానీ, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వావసు సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

....వీరమల్ల రాజుగౌడ్



**గట్టుప్పల్,30మార్చి,ప్రభాతవార్త:** ప్రజల సాంస్కృతిక జీవనంలో ఆది పండుగైన ఉగాదికి ప్రత్యేక స్థానం ఉన్నదని బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు వీరమల రాజుగౌడ్ అన్నారు. ఆదివారం ఉగాదిని పురస్క రించుకొని గట్టుప్పల్ మండల ప్రజలకు, అధికారులకుఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రైతన్నలు వ్యవసాయ పనులను ఈ పర్వదినాన ప్రారంభిస్తారని, వ్యవసాయ నామ సంవత్సరంగా ఉగాది నిలుస్తుందని తెలిపారు. ప్రకృతితో మమేకమై సాగు, ఉత్పత్తి సంబంధాల్లో పరస్పర సహకారం, ప్రేమాభిమానాలతో పాలుపంచుకునే సబ్బండవర్గాలకు ఉగాది గొప్ప పర్వదినం అని ఆయన అభివర్ణించారు. ఉగాది పచ్చడిమాదిరిగా జీవితంలో షడ్రుచులను ఆస్వాదిస్తూ ప్రతీ సందర్భాన్ని ఎదుర్కోవడం ద్వారానే మంచి చెడులు అర్థమై మానవ జీవితానికి పరిపూర్ణత చేకూరుతుందన్నారు. పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరిసేలా దీవించాలని ప్రకృతిమాతను ఆయన ప్రార్థించారు.

## ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

*కొండమల్లేపల్లి,30మార్చి,ప్రభాతవార్త:*

కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల సమయంలో అధికారంలోకి రావడంకోసం అనేక హామీలు ఇచ్చారని, అందులో భాగంగా చేయూత పథకం ద్వారా పెన్షన్ ప్రతినెల రూ.2వేలనుండి రూ.4వేలకు పెంచి ఇస్తామని, అదేవిదంగా మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి గృహిణికి ప్రతి నెల రూ.2500 అందజేస్తామని చెప్పి, నేడు అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు మరచారని, వెంటనే అమలు చేయాలని భారతీయ జనతాపార్టీ పట్టణ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం చండూరు మున్సిపాలిటీలోని 8వ వార్డు సినిమాటాకీస్ బజార్లో ఆయన ఆధ్వర్యంలో అర్హులైన ప్రజలనుండి ధరఖాస్తులను స్వీకరించారు. అనంతరం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద అర్హులకు ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, అదేవిదంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంవద్ద ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ, రాష్ట్ర స్టడీ సర్కిల్ నాయకులు భూతరాజు శ్రీహరి, రాపోలు శ్రీను, సోమశంకర్, గండూరి శివ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన చైర్మన్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 30*



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయ నూతన చైర్మన్‌గా ఎన్నికైన పట్టణ కేంద్రానికి చెందిన దోసపాటి ప్రసాద్‌కు నకిరేకల్ నియోజకవర్గ శాసన సభ్యులు వేముల వీరేశం శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఉగాది పండుగ సందర్భంగా ఎమ్మెల్యేను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా చైర్మన్‌గా ఎన్నికైనందుకు అభినందనలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. ఆలయ అభివృద్ధికి పాటుపడాలని, తన వంతు సహకారం కూడా అందిస్తానని అన్నారని ప్రసాద్ తెలిపారు.

## శతాబ్ది పంచాంగ పుస్తకం ఆవిష్కరణ

*చండూరు రూరల్,30మార్చి,ప్రభాతవార్త:*



పంచాంగకర్త బ్రహ్మశ్రీ పెండ్యాల హనుమంతరావు శ్రీ విశ్వావసునామ సంవత్సరం పంచాంగం 2025-26సంవత్సరం పంచాంగం పుస్తకాన్ని ఆదివారం గుండ్రపల్లిలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్, అప్పం లక్ష్మీపతి, బుర్రి సత్తిరెడ్డి, తిరుమణి కృష్ణయ్య, తిరుమణి భిక్షమయ్య, కందుల నరసింహ, భూతరాజు సత్తయ్య, కురుపాటి భూపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలి

...కేతావత్ బిల్యానాయక్



**చింతపల్లి,30మార్చి,ప్రభాతవార్త:** ప్రజల సాంస్కృతిక జీవితంలో ఆది పండుగైన ఉగాదికి ప్రత్యేక స్థానం ఉన్నదని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యానాయక్ అన్నారు. ఆదివారం ఉగాది పండుగ సందర్భంగా తమ సొంత గ్రామమైన ప్రశాంతపురితండాలో కులదైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ బోగ్ బండిరో కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్, మేరమయాడి గుడి నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా బిల్యానాయక్ మాట్లాడుతూ ఆ భగవంతుని ఆశిస్సులతో అందరూ అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేతావత్ కిషన్ నాయక్, జగన్ నాయక్, శ్రీను, చంద్రు నాయక్, సేవ్య, హచ్యా, నర్సింగ్, లాలు, గోవర్ధన్, దేవా, లక్ష్మణ్, జైపాల్ నాయక్, మెగ్యా, శ్రవణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది షడ్రుచుల అనురాగ సంగమం

....చెరుకు శ్రీరాములుగౌడ్

**మర్రిగూడ,30మార్చి,ప్రభాతవార్త:** శ్రీ విశ్వావసు నామ ఉగాది షడ్రుచుల అనురాగ సంగమం అని చెరుకు శ్రీరాములు గౌడ్ అన్నారు. ఉగాది పండుగ ప్రతి ఒక్కరి కుటుంబం సభ్యుల జీవితాలలో వెన్నెల వెలుగులు విరజిమ్మాలని ఆకాంక్షిస్తూ ఆయన ఆదివారం మర్రిగూడ మండల కేంద్రంలో ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. కోయిలమ్మ కమనీయ రమణీయ కుహూ కుహూ కూతలో ఆనందాన్ని ఆస్వాదిస్తూ అందరి ఆదరాభిమానాలు, ఆత్మీయ అనురాగాన్ని గుండెల నిండుగా మెండుగా పొందుతూ ఈ ఉగాది రేపటి మీ భవితకు పునాది కావాలని ఆ భగవంతున్ని మనసారా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



# తీపి చేదు సమ్మేళనమే..ఉగాది

## నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు : ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 30** శ్రీ విశ్వావసు నామ సంవత్సర పండుగ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం స్వగృహంలో ఏర్పాటు చేసిన ఉగాది పండుగ పచ్చడి వేడుకలో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన పాల్గొన్నారు,అనంతరం పంచాంగం శ్రావణం కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నకిరేకల్ నియోజకవర్గ ప్రజలందరికీ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారురైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలను చేకూర్చనున్నదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సాగునీరు, తాగునీరు, పచ్చని పంటలతో తెలంగాణలో నిత్య వసంతం నెలకొన్నదని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా దాని అనుబంధ రంగాలు, వృత్తులు బలపడి, వ్యవస్థ పరిపుష్టమైం ది. తెలంగాణ సాధించిన ప్రగతి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఖివిశ్వావాసు ’ నామ సంవత్సరం లో తెలంగాణతో పాటు భారతదేశం మరింత గొప్పగా అభివృద్ధి సాధించాలనిఆకాంక్షించారు. విశ్వవసు నామ సంవత్సరం లో ప్రజలందరికి విజయాలు చేకూరాలి ఉగాది పండగను ఇంటిల్లిపాది



ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. దినదినాభి.వృద్ధి సాధిస్తూ, దేశంలో అగ్రగామిగా వెలుగొందుతున్న తెలంగాణ రాష్ట్రం ప్రస్తుత శ్రీ విశ్వవసు నామ సంవత్సరం లో మరింత ప్రగతి సాధించాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలు, ఆనందోత్సాహాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంబయ్యా .శ్యామల శ్రీనివాస్. కౌన్సిలర్లు గాజులు సుకన్య శ్రీనివాస్. పన్నాల శ్రీనివాసరెడ్డి. యాసారపు వెంకన్న .వీరు. పోతుల రవీందర్. బెజవాడ సైదులు గౌడ్. ఆరాల వెంకన్న .లింగాల వెంకన్న .తదితరులు పాల్గొన్నారు

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

*నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 30*



ఆదివారం రోజు నికిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా నూర్ మసీద్ (పెద్ద మసీద్) లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు దైద రవీందర్ ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా రంజాన్ మాసంలో నెలరోజుల పాటు ఉపవాసాలు ఉంటూ వేడుకలను నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు నాకు పదవులు ఉన్నా లేకున్నా ఈ నియోజకవర్గ అభివృద్ధిలో సహకరిస్తూ ముస్లిం మైనార్టీ సోదరులకు అండగా ఉంటానని అన్నారు సాయంత్రం ప్రార్ధన అనంతరం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొని ముస్లిం మత పెద్దలతో కలిసి రంజాన్ ప్రత్యేకతను తెలియజేశారు సర్వ మానవాళి సుఖసంతోశాలతో ఉండేలా అల్లా దీవెనలు అందరికీ ఉండాలన్నారు ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, రషీద్ మోలానా, యూసఫ్ధ మాజిద్, జానీ, పర్వేజ్ ,హాఫీజ్,రషీద్ , ఇబ్రహీం,యూసుఫ్ , జానిపాష, జావిద్, అమీర్, జాకీర్, గౌస్, పందిరి సతీష్,చనగోని రాజశేఖర్ గౌడ్,నల్లగొండ మహేష్, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షుడు వంటేపాక యాదగిరి మరియు ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.




# బి ఆర్ ఎస్, సిపిఎం నాయకుల ముందస్తు అరెస్టు

*చిట్యాల, మార్చి 30, ప్రభాతవార్త*

ముఖ్య మంత్రి జిల్లా పర్యటన సందర్భంగా ప్రతిపక్ష పార్టీల నాయకులను పోలీసులు ఆదివారం ముందస్తు అరెస్టు చేయడాన్ని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ , బీ ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పోన్నం లక్ష్మయ్య లు తీవ్రంగా ఖండించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో హుజూర్నగర్ లో ఉగాది పండుగ సందర్భంగా సన్న బియ్యం పథకం ప్రారంభోత్స వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా చిట్యాల లో ఆదివారం ఉదయం సిపిఎం, బి ఆర్ఎస్ పార్టీల నాయకుల్ని ముందస్తుగా అరెస్టు చేయడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ముందస్తుగా అరెస్టు చేసిన వారిలో వారితోపాటు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కోనేటి ఎల్లయ్య, ఆగు అశోక్ తదితరులు ఉన్నారు.

# వేసవిలో దాహార్తిని తీర్చడం అభినందనీయం ఎమ్మెల్యే వేముల వీరేశం

*నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 30*



ఆదివారం నాడు నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్ నందు నకిరేకల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ వేసవిలో బాటసారులకు దాహార్తిని తీర్చడానికి చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం ఈ కార్యక్రమంలో మాజీ బీసీ కార్పొరేషన్ చైర్మన్ పూజ జర్ల శంభ య్య మున్సిపల్ మున్సిపల్ చైర్ పర్సన్ రజిత శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ బాలయ్య మున్సిపల్ కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్ బానోతు వెంకన్న పోతుల రవీందర్ య సారపు వెంకన్న లింగాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఉగాది పంచాంగ శ్రావణం వేడుకలు

*నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 30*

ఆదివారం రోజు నకిరేకల్ పట్టణంలోని సంతోష్ నగర్ లో " సంతోష్ నగర్ మన ఫ్రెండ్స్" కమిటీ ఆధ్వర్యంలో "విశ్వావసు" నామ తెలుగు సంవత్సర పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని శ్రీ స్వయంభు కాళికా మాత దేవాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాలుగో వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ పాల్గొన్నారు సుకన్య శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ స్వయంభు కాళికామాత దివ్య ఆశీర్వాదంతో నకిరేకల్ పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సకల సిరిసంపదలతో సుఖ సంతోషాలతో ఉండాలని మీరు తలపెట్టిన వృత్తిరీత్యా పనులు మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆ కాలిక మాత ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 4 వ వార్డు కౌన్సిలర్ గాజులు సుకన్య శ్రీనివాస్ అధ్యక్షుడు కొండ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి బడేటి రవి, కోశాధికారి కుక్కడపు



శ్రీనివాసు, గౌరవ సలహాదారు అక్కెనపల్లి వీరస్వామి, ఉపాధ్యక్షులు అయినాల రామచంద్రయ్య, పొడిచేటి శంకర్,కొంగల లింగయ్య, కోక యాదగిరి ,శీలం నాగరాజు, ఆకుల వేంకటేశ్వర్లు, కందిమల్ల శేఖర్ రెడ్డి,గంధం సుధాకర్, పోతుల వేంకటేశ్వర్లు,రావుల వీరయ్య,గంధం చందు, ఉప్పు మారుతి, ఉప్పు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

# సమాజంకోసం పని చేసే స్వయం సేవక్ సంఘ్

*నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 30*

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం అద్భుతమైన కార్యక్రమాలు సమాజంలో మిళితమై సమాజానికి అనుగుణంగా సమాజం కోసం పనిచేస్తుందని పేర్కొన్నారు నూకల విజయ్ కుమార్.ఉగాది పండుగ సందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నార్కట్పల్లి శివాజి శాఖలో నక్క నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వయం సేవకులను ఉద్దేశించి మాట్లాడారు.ప్రకృతి ఆధారంగా జీవనం జీవించే పద్ధతిని హైందవ భారతీయ సాంప్రదాయం నేర్పుతుంది,రుతువుల ఆధారంగా మన భారతీయ సంస్కృతి ధర్మము ఆచార వ్యవహారం అంతా క్రమపద్ధతిలో ప్రకృతితో మమేకమై జీవించే జీవన పద్ధతి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# సామూహికంగా ఉగాది ఉత్సవాలు

*నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 30*



తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగను కాలనీ వాసులంతా ఒకే చోట జరుపుకుని ఆనందాన్ని పంచుకున్నారు.మండల బిఆర్ఎస్ పార్టీ యువనాయకులు నడింపల్లి నరేష్ నివాసంలో అక్కడి వారంతా ఒకే చోట ఉగాది పర్వదినాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకుని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.సామూహికంగా ఒకే చోట ఉగాది పచ్చడి తయారుచేసి పంచుకోవడం ఆనందంగా ఉందని, మన పండుగలు మన ఐక్యతను పెంచడానికే అన్న భావన కలిగిందని వారు పేర్కొన్నారు.

# చెర్వుగట్టులో ఉగాది వేడుకలు



**నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 30** ప్రసిద్ధ శైవక్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం గట్టు క్రింద అమ్మవారి సన్నిధిలో ఆదివారం తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పర్వదినంను పురస్కరించుకుని ప్రత్యేక వేడుకలు నిర్వహించారు.దేవాలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ గ్రామ ప్రముఖులు ప్రజలకు ఉగాది విశిష్టతను తెలుపుతూ మారుతున్న దేశకాలమాన పరిస్థితులకు అనుగుణంగా ఉగాది సందర్భంగా మారనున్న గ్రహాశి ఫలాల వివరాలు తెలుపుతూ పంచాంగ శ్రవణం చేశారు.రానున్న నెలలో పాటించవలసిన నియమాలు, చేయవలసిన పరిహారాలను వివరిస్తూ గ్రామ,వ్యక్తిగత రాశి ఫలాలను వివరించారు.కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు,నాయకులు నవీన్ రెడ్డి,వారాల రమేష్, నర్సిరెడ్డి, కంబంపాటి వెంకటయ్యా, రాజశేఖర్ రెడ్డి తదితర నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.




# ప్రజలందరికీ రంజాన్ ఈద్ ముబారక్ తెలిపిన హౌస్ ప్లానర్ ఫయాజ్

**కొండమల్లేపల్లి,30మార్చి,ప్రభాతవార్త:**

ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ పండుగ సామరస్యానికి, సహృదయానికి, సర్వ మానవ సమానత్వానికి,కరుణకు,దాతృత్వానికి ప్రతీక అని, అల్లా దీవెనలతో ప్రజలకు ప్రపంచ మానవాళికి సకల శుభాలు కలగాలని దేవరకొండ నియోజకవర్గ హౌస్ ప్లానర్ షేక్ ఫయాజ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్త ప్రజానీకానికి రంజాన్ ఈద్-ఉల్-ఫితర్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. క్రమశిక్షణ, దాతృత్వం,ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన రంజాన్ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు ముగింపు వేడుక అని,మనుషులలోని చెడుభావనలు,అధర్మం,ద్వేషం రూపుమాపే గొప్ప పండుగన్నారు.రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైనది, ఇది ఇస్లాంలో 5 ప్రధాన స్థంబాలలో ఒకటైన ఉపావాస దీక్ష రోజా నెల అన్నారు.ముస్లిం సోదరులు సూర్యోదయంనుండి సూర్యాస్తమయం వరకు నిద్ర,ఆహారం,నీరు,సంపాదన ఇతర అనేక విషయాలు త్యజించి, కఠోర కఠిన ఉపవాస దీక్షలు చేశారని,ఇది కేవలం భౌతిక త్యాగమే కాకుండా,ఆధ్యాత్మిక,స్వచ్ఛత,దైవభక్తి,శాంతి సహనం,అనే విలువలను బలోపేతం చేస్తుందని వివరించారు.పవిత్రమాసంలో ఖురాన్‌పఠనం,తరావీ నమాజ్, దానం జకాత్, సామాజిక సేవా కార్యక్రమాలు ఎక్కువగా



నిర్వహించారని, రంజాన్ ముగిసిన అనంతరం పండుగను ముస్లిం సోదరులు ఎంతో వైభవంగా జరుపు కుంటారని తెలిపారు.రంజాన్ మాసం అనేది శాంతి, ఐక్యత, సామాజిక సౌభ్రాతృత్వం ప్రేరేపించే కాలమని తెలిపారు. మత సామరస్యం, ప్రేమ, పరస్పర సహకారం వంటి విలువలను రంజాన్ మాసం గుర్తు చేస్తుందని వ్యాఖ్యానించారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసాన్ని సంప్రదాయ బద్ధంగా పాటించారని, సమాజంలో శాంతి నెలకొనేలా ప్రార్థనలు నిర్వహించా రన్నారు. ఖురాన్ పఠనం,ఉపవాస దీక్షలు,తారవీ ప్రార్థనలు, ధానధర్మాలు, మతపరమైన ఆచారాలు పూర్తి చేసుకొని ఎంతో సంతోషంగా ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు శాంతి, ఐక్యత, ఆరోగ్యం,ధనం,మంచి జరగాలని ఆశిస్తూ సమస్త ప్రజానీకానికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేయడం గొప్ప సేవ

**మాజీ ఎంపీలు వంగాల ప్రతాప్ రెడ్డి, తేర సత్యనారాయణ రెడ్డి**
**సూర్య హాస్పిటల్ ఎండి డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో**
**చలివేంద్రాలు ప్రారంభం**



**పెద్ద అడిశర్లపల్లి, 30 మార్చి, ప్రభాతవార్త:** చలివేంద్రాల కేంద్రాలు ఏర్పాటు చేయడం గొప్ప సేవ అని మాజీ ఎంపీపీలు వంగాల ప్రతాప్ రెడ్డి, తేర సత్య నారాయణ రెడ్డి,పి.ఏ. సి ఎస్ చైర్మన్ తేరా మణిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ నేర్మటి సతీష్ రెడ్డిలు కొనియాడారు, ఉగాది పర్వదినం సందర్భంగా మండలం లోని అంగడిపేట ఎక్స్ రోడ్, పీఏ పల్లి లో సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి సొంత నిధులతో పేద ప్రజల కోసం వేసవి దాహం తీర్చడానికి చలివేంద్ర కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది,ఈ సందర్భంగా సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరికీ విశ్వ వసు నామ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు, మండలంలో ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు, మండల కేంద్రంలోని



పార్కు ప్రదేశం చాలా సంవత్సరాలుగా నిరు ప్రయోగంగా ఉందని గ్రామస్తులు తన దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి సొంత ఖర్చులతో ముళ్లపదలను తొలగించి అట్టి ప్రదేశాన్ని ప్రజలందరూ ఉపయోగపడే విధంగా క్రీడా ప్రాంతంగా ఏర్పాటు చేయడం జరిగింది, యువకులు ప్రజలందరికి కోసం వాలీబాల్, సెటిల్ బ్యాటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు వాటికి సంబంధించిన సామాగ్రిని కూడా ప్రజలకు ఆయన బహుకరించడం జరిగింది, గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొర్ల సైదమ్మ శ్రీనివాస్, గణపురం శంకర్, బొల్లి గొర్ల కొండలు, ఎర్ర ముత్తయ్య, గొర్ల వెంకటయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి మహేందర్, వంగాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ పాండు నాయక్,సంకు జానా రెడ్డి, వీరమల్ల సతీష్,బుయ్యా కోటేష్ ముదిరాజ్ పేర్ల లక్ష్మయ్య, పోతేం గోవర్ధన్, బొల్లి గొర్ల కోటేష్, ధర్మాపురం మల్లేష్, పోతెం శంకర్, సల్ల అన్వేష్, చిట్టి మల్ల శివ శంకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు,

## అనంత స్వర్ణగిరిలో ఘనంగా ఉగాది వేడుకలు

**విశ్వసునామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం**



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 30** కక్కిరేణి,మాంద్ర చిన్న తుమ్మలగూడెం గ్రామాల శివార్లలో నేలవై యున్న అనంత స్వర్ణగిరి శ్రీ పట్టాభి రామ చంద్ర స్వామి దేవాలయంలో ఆదివారం నాడు శ్రీవిశ్వా వసు నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు .పండుగ సందర్భంగా ఆలయంలో పంచాంగ శ్రవణం శ్రీరామదాసు సేవాసమితి అధ్యక్షులు ఉంద్ర లింగారెడ్డి భాగ్యమ్మ, ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ ఉత్తరపల్లి మణికంఠ చార్యులు ఆద్వర్యంలో గ్రామ పౌరోహితులు ఉత్తరపల్లి నరసింహచార్యులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ సంవత్సరం రాశులఫలాలు వర్షం,పాడి పంటలు, రాజకీయ, విద్య, ఉద్యోగం తదితర అంశాలను కూలంకశంగా వివరించారు. కార్య క్రమంలో అర్చకులు పెద్దింటి శ్రీనివాసఫణిధర్,సామజిక కార్యకర్త వేముల సైదులు,యాట వెంకన్న, ప్రజ్ఞాపురం సత్తయ్య,మల్లెబోయిన చిన్నరామ లింగయ్య, మేడి పరుష రాములు, కుంచపు యల్లయ్య, మెద్దు వెంకట్ రెడ్డి, రేముడాల సత్తయ్య, భాషవబోయిన భిక్షం నాగమ్మ, ప్రభు, స్వాతి, గణేష్, పంగ అఖిల్,ఆవుల శ్రీను,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉగాది త్రైత శకం క్యాలెండర్ ఆవిష్కరణ



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 30** ప్రతి సంవత్సరం నూతన సంవత్సరం అంటూ జనవరి నెల నుండి డిసెంబర్ వరకు ఉన్న ఇంగ్లిష్ క్యాలుండర్‌ను ప్రతి ఒక్కరూ ఆవిష్కరిస్తారు కానీ మన హిందూ ధర్మం ఆధారంగా జరుపుకునే తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగ సందర్భంగా ఉగాది నుండి ప్రారంభమయ్యే తెలుగు నెలల క్యాలెండర్‌ను ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందని,ఇటువంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టిన త్రైత శకం సభ్యులను నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అభినందించారు. ఆదివారం ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞానవేదిక ఆ్వర్యంలో ప్రచురించిన త్రైత శకం ఉగాది నుండి ఉగాది కాలమానిని ఆయన ఆవిష్కరించారు.ఉగాది పర్వదినంను పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.త్రైత సిద్ధాంత సంఘం సభ్యులు పల్లెర్ల ప్రవీణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం పట్టణ కేంద్రానికి చెందిన దోసపాటి ప్రసాద్ శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయ నూతన చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

## కట్టంగూరు మండలంలో ఘనంగా ఉగాది వేడుకలు

*కట్టంగూర్, మార్చి 30, ప్రభాతవార్త*



ఉగాది పండుగను కట్టంగూర్ మండల కేంద్రంతో పాటు మండలం లోని వివిధ గ్రామాల ప్రజలు శ్రద్ధుచులతో ఆనందోత్సవాల మధ్య ఆదివారం ఘనంగా నిర్వహించారు. కట్టంగూర్, ఐటీపాముల, ఈదులూరు, బొల్లేపల్లి, పామనుగుండ్ల, కలిమెర తదితర గ్రామాలతో పాటు మండల వ్యాప్తంగా గృహాలలో పచ్చడి సేవించి ఒకరికొకరు పచ్చడి వితరణ చేసి ఉగాది శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామాల్లో ప్రజలు ఇండ్లకు మామిడి తోరణాలతో అలంకరించి, పండుగ ప్రత్యేక వంటకాలైన భక్ష్యాలు, షడ్‌రుచుల ఉగాది పచ్చడి, పిండి వంటలు చేసుకొని పండుగను ఘనంగా జరుపుకున్నారు. అలాగే మామిడి తోరణాలు, రంగు రంగుల విద్యుద్దీపాలతో అలంకరించి ప్రత్యేక పూజలు, ఉగాది పచ్చడి చేసి భక్తులకు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని శ్రీ ఉమా నాగలింగేశ్వరస్వామి ఆలయంలో ఆలయ పూజారి పెండ్యాల శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. కమిటీ చైర్మన్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్, భక్తులు ఇల్లెందుల కృష్ణమూర్తి, ఇల్లెందుల రామ్మూర్తి,పబ్బతి లక్ష్మయ్య, పిల్లలమర్రి రాములు, సీనియర్ జర్నలిస్టులు ఇల్లెందుల గోపీనాథ్, పోగుల నగేష్, నాగోజు శ్రీధర్, ఒరుగంటి రమేష్ లతోపాటు ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

*డిండి మార్చి 30 ప్రభాతవార్త*



డిండి మండల కేంద్రంలోని మజీద్ లో ఆదివారం ఉపవాస దీక్షలు ఉన్న ముస్లిం సోదరులకు డిండి మండల కేంద్రానికి చెందిన మల్లెపాకుల జయవర్ధన్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లింలంతా సామూహిక ప్రార్థనల అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొని ఉపవాస దీక్షలను విరమించారు.

## ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పచ్చడి పంపిణీ

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 30** ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని నార్కెట్పల్లి మండల కేంద్రంలోని శ్రీ వారిజాల వేణు గోపాలస్వామి దేవస్థానంలో ఆదివారం నిర్వహించిన పంచాంగ శ్రవణ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులు,గ్రామ ప్రజలకు నార్కెట్‌పల్లి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమమును ఏర్పాటుచేసి భక్తులకు పచ్చడిని పంపిణీ చేశారు.కార్యక్రమంలో మేడబోయిన శ్రీను,నడింపల్లి శ్రవణ్, వడ్డెగోని రామలింగం,కొప్పు అంజన్,గూడూరు అంజిరెడ్డి, గణేష్, నర్సింహ్మా కన్నెబోయిన, నల్లగాండ నాగరాజు, పల్లెర్ల నాగరాజు, నర్సింహ్మా, దోసపాటి కోటయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన భద్రాద్రి రాముల వారి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు

## -మొదటి రోజు మృత్సంగ్రహణం, వాస్తుపూజతో అంకురార్పణ
## -ఉగాది పర్వదినం రోజున భద్రాద్రిలో బారులు తీరిన భక్తజనం



*భద్రాచలం, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామివారి దేవస్థానంలో జరిగే వసంత పక్ష ప్రయుక్త నవాహ్నిక శ్రీరామనవమి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలకు ఆదివారం అంకురార్పణ చేశారు. తొలుత పవిత్ర గోదావరి నది నుండి పుణ్య జలాన్ని తీర్థబిందెతో మేళతాళాల మధ్య తీసుకువచ్చారు. అదేవిధంగా శ్రీస్వామి వారి



ఉత్సవమూర్తులను దేవస్థాన ఆవరణంలోని బేడా మండపానికి భక్తుల జయ జయధ్వానాల నడుమ పల్లకీలో తీసుకుని వచ్చి వేదికపై ఆశీనులను చేశారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకం, ఋత్విక్ వరణం, రక్షాబంధనం, స్నపన తిరుమంజనం క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఏప్రిల్ 6న జరిగే స్వామివారి కళ్యాణ క్రతువులో పాల్గొనే రుత్వికులకు, అర్చకులకు దీక్షా వస్త్రాలు దేవస్థాన సహాయ కార్యనిర్వహణాధికారి శ్రావణ్‌కుమార్ అంద చేశారు. అదేవిధంగా సాయంత్రం అనంతరం శ్రీస్వామి వారి తిరువీధి సేవలో భాగంగా ఉత్సవ మూర్తులను కల్పవృక్షవాహనంపై ఆశీనులను చేసి వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు, భక్తుల



జయ జయ జయ ధ్వానాల నడుమ ఊరేగింపుగా తీసుకుని వెళ్ళి తాత గుడి సెంటర్‌లో ఉన్న గోవిందరాజు స్వామి గుడి వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ మత్సంగ్రహణం(పుట్ట మన్ను) సేకరించి ఆలయంలో వాస్తు పూజ,పుణ్యాహవచనం పూజా కార్యక్రమంతో అంకురార్పణ మహోత్సవాన్ని ప్రారంభించారు.

### -ఉగాది పర్వదినం రోజున భద్రాద్రిలో బారులు తీరిన భక్తజనం

ఆదివారం శ్రీవిశ్వావసు నామ సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకుని అనేకమంది భక్తులు శ్రీస్వామి వారి దర్శనార్థం భద్రాద్రి విచ్చేసారు. వీరి రాకతో భద్రాచలం పురవీధులన్ని శ్రీరామ జయ రామ జయ జయ రామ అనేస్మరణతో మారుమ్రోగింది. భక్తులకు



ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవస్థానం యంత్రాంగం చర్యలు చేపట్టారు. నూతన సంవత్సరం ఎటువంటి ఆటుపోట్లు ఎదురవ్వకుండా సుఖశాంతులు, సిరిసంపదలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో విరాజిల్లాలని శ్రీసీతారామచంద్రస్వామి వారిని వేడుకున్నారు. కాగా అర్చకస్వాములు ఉదయం ఉగాది ప్రసాద వితరణ గావించారు. కాగా ఏప్రిల్ 5వ తేదీ



సాయంత్రం ఎదుర్కోళ్ళు ఉత్సవం,ఏప్రిల్ 6 న శ్రీరామనవమి,ఏప్రిల్ 7 న పట్టాభిషేకం ఉత్స వాలను ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా యావన్మంది భక్త జన సందోహం నడుమ మిథిలా ప్రాంగణంలో చేయనున్నారు. ఈసారి సుమారు లక్షమంది వరకు భక్తులు రామయ్య కల్యాణానికి రానున్నారనే అంచనాతో అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశారు.

# ఉగాది రోజున హిందూ ముస్లింలు
# జరుపుకొనే మహా..పక్రిసవలి జాతర

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

ఎల్కాతుర్తి మండలములో ధామేర గ్రామములో ఉగాది రోజున వివిధ జిల్లాలనుండి కాకుండా దేశాలనుండి ధామేరకు చేరుకొని వచ్చి కొబ్బరికాలు జెండా పట్టుకుని ఎల్నాటి మెట్లు లేకుండా జెండాలు కట్టుకొని భక్తులు మొక్కులు తీర్చుకుంటార నీ మత పెద్ద ఎండి అంకుస్ అన్నారు వారు తెలిపిన వివరాల ప్రకారం ఉగాది రోజున వివిధ రాష్ట్రాల నుండి జిల్లాల నుండి దామేరకు చేరుకొని భక్తులు వారి యొక్క కోరికలు తీర్చిన అనంతరం జండాలు పట్టుకొని గుట్ట మీద ఉన్న దేవునికి మొక్కులు అప్ప చెప్తారని ఈ సందర్భంగా మహమ్మద్ అంకుస్ మీడియా కు వివరించారు ఉగాది రోజున సాంప్ర దాయ పద్ధతిలో గుట్టమీదికి ఎక్కడానికి తాళ్ల సహా యంతో ఉదయము నుండి రాత్రి 12 గంటల దాకా బ్యాండ్ సప్పులతో భక్తులు హోరాహోరీగా జనస మూహంతో వెళ్లి వారి యొక్క కోరికలు



తీర్చుకొని జెండాలు కొబ్బరికాయలు కొట్టుకొని సుఖ సంతోషాలతో జీవించాలని పక్రిషవలి గుట్ట ఏక్కి భక్తులు తమ తమ కోర్కెలు తిరుచుకుం ట్టరని అన్నారు ఉగాది రోజున గుట్టకి ్నద పెద్ద పెద్ద మిఠాయి దుకాణాలు అట బొమ్మలు పిల్ల లు పెద్దలలో పండుగ వాతావరణంలో హిందూ ముస్లిములు ప్రతి ఏడు సాంప్రదాయ పద్ధతిలో జరుకోవాడం ఆనవాయితీగా వస్తాంది అని పిల్లలకు పెద్దలకు గుట్టెక్కడం దిగడంఅల్ల మహి మతో ఎలాంటి ప్రమాదాలు జరగవు అని మత పెద్దలు అంటారు...హిందూ ముస్లింలకు ఎలాంటి అసంఘటన కార్యక్రమాలు జరగకుండా ముందు జాగ్రత్తగా ఎస్సై ప్రవీణ్ కుమార్ కుమార్ ఆధ్వర్యంలో బందో బస్తూ నిర్వహించారు..

## లక్ష్మక్క జాతరలో జనాల సందడి

*గూడూరు, మార్చి 30, ప్రభాతవార్త*

మండలంలోని మూడు ప్రాంతాల్లో ఆదివారం జరిగిన లక్ష్మక్క జాతరలో జనాలు సందడి చేసారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు తల్లులకు మొక్కులు చెల్లించుకున్నారు. అప్పరాజుపల్లి, గుండెంగ శివారఉలోని గుడితండా, పడమటి తండాలో ప్రతి ఉగాది పర్వదినం తెల్లవారి వచ్చే ఆదివారం లక్ష్మక్కజాతర నిర్వహిస్తారు. ఈ సారి ఉగాది ఆదివారం రోజే రావడంతో అదేరోజు జాతర నిర్వహించారు. గిరిజనులకు ఆరాధ్య దైవంగా ఉన్న లక్ష్మక్క తల్లిని ప్రతియేటా కొలుచుకునేందుకు ఈ మూడు ప్రాంతాల్లో జరిగే జాతరకు పెద్దెత్తున తరలి వస్తుంటారు.

## సీఎం రేవంత్ రెడ్డి సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

*మునగాల మార్చి 30 ప్రభాతవార్త*



హుజూర్నగర్ లో నిర్వహించే సన్న బియ్యం పంపిణీ సభకు మునగాల మండలం నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల .జైపాల్ రెడ్డి మాట్లాడుతూ మండలం నుండి సుమారు 5000 జనాభా తరలిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకానికి ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నల్లపాటి .శ్రీనివాస్ ,ఎల్క నరేందర్ రెడ్డి, ఉప్పుల. జానకి రెడ్డి, కాసర్ల. శ్రీనివాస్ బచ్చు.అశోక్, తక్కెలపాటి. సాయి, కాసర్ల. కోటేశ్వరావు, నాగుల్ పాషా పాల్గొన్నారు

## దుస్తుల పంపిణీ.

*కోదాడ, మార్చ్ 30, ప్రభాతవార్త:*



పట్టణంలోని శ్రీరంగాపురం వద్దగల మసీదులో ఉపవాస దీక్షలో ఉండే విద్యార్థులకు, శ్రీరంగపురం గ్రామస్తులకు గత నెల రోజులుగా 200 మందికి కోదాడ సనా కాలేజీ యాజమాన్యం సహార్ భోజనాలు ఏర్పాటు చేశారు. కాగా ఈరోజు చివరి రోజు కావడంతో నెల రోజులుగా సహార్ భోజనాల కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు అహర్నిశలు కృషి చేసిన వారికి రంజాన్ పండుగ సందర్భంగా ఉచితంగా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ మాసంలో దానధర్మాలు చేయడం పుణ్యకార్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సనా కాలేజీ యాజమాన్యం నవమన్, అఫ్రోజ్, అహ్మద్, అహ్మద్ మోలానా నద్వి, నిజాం, మాస్టర్ మున్నా, హసర్, జబ్బర్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వావసు నామసంవత్సరంలో సీతమ్మ వారి ఆదాయమే ఎక్కువ

### -భద్రాద్రి దేవస్థానంలో నేత్రపర్వంగా పంచాంగ శ్రవణం
### -ఆసక్తిగా ఆలకించిన భక్తజనం

*భద్రాచలం, ప్రభాతవార్త :*

విశ్వావసు నామ నూతన సంవత్సరం ఆరంభాన్ని





పురస్కరించుకుని భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో పంచాంగ శ్రవణ క్రతువు ఆదివారం సాయంత్రం నేత్రపర్వంగా సాగింది. క్రతువులో భాగంగా శ్రీస్వామి వారి, అమ్మవారి ఆదాయ, వ్యయం



లెక్కలను దేవస్థాన స్థానాచార్యులు కే.ఈ.స్థలశాయి లెక్కించారు. ఈ సందర్భంగా స్థానాచార్యులు వివరిస్తూ ... రామయ్య ఆదాయం 08,వ్యయం 02,రాజపూజ్యం 07,అవమానం 03 అని వెల్లడించారు. అదేవిధంగా సీతమ్మవారి ఆదాయం 14, వ్యయం 02, రాజపూజ్యం 06,అవమానం 06 అని పేర్కొన్నారు. దేవస్థానం ఆవరణంలోని బేడామండపంలో జరిగిన ఈ క్రతువును వీక్షించేందుకు, ఆలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో ఆసక్తిగా పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు సంవత్సరాది వేడుకలు

*మిర్యాలగూడ, మార్చి 30 ప్రభాతవార్త*





విశ్వావసు నామ తెలుగు సంవత్సరాది వేడుకలను అదివారం మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగాహిందువులు ఘనంగా జరుపుకున్నారు. తెలుగు వారి తొలి పండుగ ఉగాది పురస్కరించుకొని ఇళ్లు వ్యాపార సంస్థలకుమామిడి తోరణాలు పూలతో సంప్రదాయరీతిలో అలంకరించి చిన్నా పెద్ద కొత్త దుస్తులు ధరించి అలయాల్లో ప్రత్యేక పూజలు జరిపారు. పండుగ సందర్భంగా పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులకు ఉగాది పచ్చడిని తీర్ధ ప్రసాదంగాపంపిణీ చేశారు. అనంతరం పంచాంగ శ్రవణం ఏర్పాటు చేసిన వేద బ్రాహ్మణులు విశ్వావసు నామ సంవత్సరంలో అభివృద్ధి వ్యక్తుల రాశి ఫలితాలతో పాటు పాడి పంటలు, వాతావరణ పరిస్థితుల గురించి ప్రజలకు వివరించారు. ఉగాది వేడుకల్లో భాగంగా హనుమాన్‌పేట శ్రీ సీతారామమందిరంలో శతాబ్ధి పంచాంగ కర్త పెండ్యాల హనువ ంతురావునామ సంవత్సర పంచాంగ శ్రవణం నిర్వహించగా అలయ కమిటి ప్రతినిధులు పెండ్యాలను ఘనంగా సత్కరించారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామంలో శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగాఅదివారం తెల్లవారుజామున శ్రీ కనకదుర్గా, మహాలక్ష్మి, మహాసరస్వతి, గణపతి, సుబ్రమణ్యేశ్వర, నవగ్రహసహిత దేవాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉగాది పచ్చడిని తీర్ధప్రసాదంగా పంపిణీ చేశారు. పద్మశాలి సంఘం అధ్వర్యంలో ఉగాది వేడుకలు.. మిర్యాలగూడ పట్టణ పద్మశాలి సంఘం అధ్వర్యంలో అదివారం సంఘం భవనంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగు నూతన సంవత్సర ఉగాదిరోజున పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. అయా రాశుల అదాయ వ్యయాలు లాభ నస్టాలుక్లుప్తంగా వివరించారు. వ్యవసాయం, పారిశ్రామికరంగం, విద్యా, వైద్యం, యువకులు, విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు, కార్మికులకు రాశి ఫలాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం కన్వీనర్ బావండ్ల పాండు, బిసి జేఏసి రాష్ట్రనాయకులు మారం శ్రీనివాస్, నాయకులు రాపోలు వెంకటేశ్వర్లు, రాంబాబు, రామప్రసాద్, కృష్ణయ్య, కోడి జనార్ధన్‌లు పాల్గొనగా పంచాంగ శ్రవణం, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ముస్లీం కుటుంబాలకు రంజాన్ కిట్ల పంపిణీ

*మిర్యాలగూడ, మార్చి 30 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయవాది మదాస్ భరత్‌చంద్ర యువతకు స్పూర్తి ప్రధాత అని నల్లగొండజిల్లా ప్రఖ్యాత సోషల్‌సర్వీస్ అర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్‌షేక్ అన్నారు. పవిత్ర రంజాన్ మాసం చివరి రోజైన అదివారం 10మంది ముస్లీం కుటుంబాలకు సేమియా కిట్లు పంపిణీ చేసేందుకు అయన ముందుకు రావడం అభినందనీయమన్నారు. పట్టణంలోనివిద్యానగర్ కాలనీలో మదాస్ భరత్ చంద్ర అర్థిక సహకారంతో అందజేసిన కిట్లను హమీద్ పంపిణీ చేశారు. రంజాన్ ఉపవాస దీక్షలను ముస్లీం సోదర సోదరీమణులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్ధార్‌నాయబ్, జానీపాషా తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

*.మాడుగులపల్లి, మార్చి 30ప్రభాతవార్త*



మండలంలోని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన టీ టీ డీ పి నాయకులు జడ రాములు యాదవ్, అత్యంత పవిత్ర మాసంగా భవించే మాసం ఇది, ఈ మాసం లో ముస్లిం లు శాంతి, ప్రశాంతత, ధాత్రుత్వం, ప్రత్యేక ప్రార్ధనలు జరుపుకొని నూతన వస్త్రాలు ధరించి జరుపుకునే పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ఉమ్మడి మండల వ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా శ్రీవిశ్వావసు నామ ఉగాది వేడుకలు

*చౌటుప్పల్, మార్చి 30 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో మాజీ సర్పంచు రామనగోని శంకర్ ఆద్వర్యంలో శ్రీవిశ్వావసు నాఘ నామ తెలుగు ఉగాది వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పంచాంగ శ్రావణం గావించారు. ప్రత్యేకంగా తయారు చేసిన ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. అనంతరం బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఆద్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహించినటువంటి 120వ మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. కార్యక్రమాల్లో బిజెపి మాజీ ఉప సర్పంచు పిల్ల బుచ్చయ్య, కిసాన్ మోర్చా మాజీ మండల అధ్యక్షులు బండారు మహేశ్వర్‌రెడ్డి, కడారి ఐలయ్య, ఎడ్ల మహేశ్వర్‌రెడ్డి, ఊదరి రంగయ్య, పర్నె అంజిరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, కొండాపురం దుర్గయ్య, శేఖర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ, బత్తిని దాసు, ర్రగోని శ్రీను, శ్రీకాంత్‌రెడ్డి, బాతరాజు ప్రవీణ్, ఇటుకల దామోదర్‌రెడ్డి, పోలెపల్లి భాస్కర్, ఎర్రగోని మల్లేశం, బొడ్డు మల్లేశం, కృష్ణారెడ్డి, పెద్దగోని లింగమయ్య, బాతరాజు లింగస్వామి, బాతరాజు గణేష్, ఇటికాల రామకృష్ణారెడ్డి, శివశంకర్ తదితరులున్నారు.

## ఘనంగా శ్రీవిశ్వావసు నామ ఉగాది వేడుకలు

*చౌటుప్పల్, మార్చి 30 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఆదివారం శ్రీవిశ్వావసు నామ తెలుగు సంవత్సర వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లోని ప్రధాన ఆలయాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మట్టి కుండల్లో ఉగాది పచ్చడిని తయారు చేసి పంపిణీ చేశారు. పంచాంగ పఠనం గావించారు. చౌటుప్పల్‌లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో నిర్వహించిన ఉగాది వేడుకల సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు పెద్ది సుధాకర్ శర్మ శ్రీవిశ్వావసు నామ సంవత్సర పంచాగ పఠనం గావించి, ఉగాది పచ్చడి వితరణ గావించారు. అనంతరం ఏప్రిల్ 6న స్థానిక ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో నిర్వహించే శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణోత్సవాల సందర్భంగా రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, ఆలయ కమిటీ ధర్మకర్తలు కాంశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం, తూర్పాటి నర్సింహా, వర్కాల వెన్నెల రవి, పట్టణ ప్రముఖులు మంచికంటి భాస్కర్‌గుప్తా, గుజ్జుల సురేందర్‌రెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, దాచెపల్లి ప్రకాష్‌గుప్తా, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, బొబ్బిళ్ల శ్రీరాములు, కడారి కల్పన, మునుకుంట్ల సత్యనారాయణ, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, వర్కాల రాము, తాడూరి పరమేష్, పస్తం గంగరాములు, వడ్డగాని నర్సింహా, బొబ్బిళ్ల రాజేందర్, కొసనం రాంరెడ్డి, ఉప్పల కృష్ణగుప్తా, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, గోశిక బాలనర్సింహా, కాసుల వెంకటేశం, చింతల తిరుమల్‌రెడ్డి, వీరమల్ల యాదయ్య, మునుకుంట్ల జంగయ్యగౌడ్, పాశం రామాంజనేయులు, బండమీది ఎల్లయ్య, నల్ల పర్వతాలు, జక్కర్తి శేఖర్, ఊడుగు శ్రీశైలం, ఆలయ అర్చకులు రోహిత్‌శాస్త్రి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రీవిశ్వావసు నామ ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఆలయ చైర్మన్ నాగిళ్ల రామచంద్రం, ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్, ఊదరి శ్యాంసుందర్, చింతల ప్రభాకర్‌రెడ్డి, ఉస్కాగుల శ్రీను, ఎలకరాజు మల్లేశ:ం, తూర్పునూరి నర్సింహాగౌడ్, ఆరుట్ల లింగస్వామి, చెవ్వగోని మహేష్, నకరికంటి శ్రీశైలం, గట్టు పవన్, నల్ల గణేష్, కానుగు నరసింహా, ఆలయ పూజారి సంతోష్‌శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ వార్త

## వినియోగదారులకు నాణ్యమైన చికెన్ అందించాలి

*మిర్యాలగూడ, మార్చి 30 ప్రభాతవార్త*



వినియోగదారులకు నాణ్యమైన శుభ్రతమైన చికెన్ అందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) అన్నారు. అదివారం పట్టణంలోని హౌసింగ్‌బోర్డులోపూర్ణ చికెన్ మార్కెట్‌ను ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, మాజీ ఎమ్మెల్యేలు తిప్పన విజయసింహారెడ్డి, జూలకంటి రంగారెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూనిరుద్యోగ యువతకు ఇలాంటి షాపులు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో షాపు యాజమాని పేలపోలు శ్రీనివాస్, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ కౌన్సిలర్లు, బిఎఅల్‌అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించండి

### -మున్సిపల్ కమిషనర్ యూసుఫ్

*మిర్యాలగూడ, మార్చి 30 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణ ప్రజల సౌకర్యార్థం 90శాతం వడ్డీ రాయితీతో అస్తి పన్నులు, నల్లా బిల్లులుచెల్లింపుకు ఈనెల 31 వరకు అవకాశం ఉందని మిర్యాలగూడ కమిషనర్ ఎండి యూసుఫ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని, పట్టణ ప్రజలు కౌంటర్‌లో అస్తి పన్నులు, నల్లా బిల్లులు చెల్లించాల్సింది కోరారు. అస్తిపన్నులు, నల్లా బిల్లులుట్రేడ్ లైసెన్స్ ఫీజులు సకాలంలో చెల్లించి మిర్యాలగూడ పట్టణాభివృద్ధికి సహరించాలన్నార్లు.

## ముస్లీం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ

### 23వ వార్డు ఇంచార్జి అరీఫ్

*మిర్యాలగూడ, మార్చి 30 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణం అశోక్‌నగర్ 23వ వార్డులో కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జి మహమ్మద్ అరీఫ్ అధ్వర్యంలోఅదివారం ముస్లీం సోదరులకు పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా తోఫా అందజేశారు. ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ వార్డులో నిరుపేద కుటుంబాలకు నిత్యావ సరుకులు పంపిణీ చేయడంతో పాటు కరోనా లాంటివిపత్కర పరిస్థితుల్లో పలు కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేసినట్లు తెలిపారు. అపదలో ఉన్నఅభాగ్యులకు అపద్బాంధవుడయ్యారని, సరస్వతీ పుత్రులకు తనవంతుగా అర్థిక సహాయం అందజేస్తూ విద్యా వ్యాప్తికి విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందరితో మమేకమవుతూ సేవా కార్యక్రమాల ద్వారా పలువురి మన్నలు పొందుతున్నట్లు తెలిపారు. వారి వెంట ముహమ్మద్ రఫీ, ఫేరోజ్, అప్జాల్, మొజ్, రౌఫ్‌మున్నా, జుబేర్‌లున్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీ లు అమలు చేయాలి



హుజూర్ నగర్ టౌన్, మార్చి 30, (ప్రభాతవార్త) : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని మాజీ జెడ్పిటిసి బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కొప్పుల సైదిరెడ్డి అన్నారు. ఆదివారం రోజున హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ప్రతిపక్ష పార్టీ నాయ కులను ముందస్తుగా అరెస్ట్ చేసిన సందర్భంగా పోలీస్ స్టేషన్లో వివిధ పార్టీల నాయకుల తో కలిసి ఆయన మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గం వ్యాప్తంగా సీఎం రేవంత్ రెడ్డి పర్యటన పై నిరసన వ్యక్తం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానా లను, నిర్బంధ వైఖరిని ఖండిస్తు న్నామన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఇతర ప్రతిపక్ష పార్టీ నాయకు లను,యూత్ సభ్యులను ఉగాది పండుగ రోజు ముందస్తు అరెస్టు చేయడం ప్రజాస్వామ్య పద్ధతి కాదన్నారు ఇలాంటి అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపా రు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నించే గొంతులను అక్రమ అరెస్టులు నిర్బంధాలతో అణచివేయలని చూస్తున్నారని పేర్కొన్నారు ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు రైతన్నలకు కౌలు రైతులకు రైతు భరోసా రూ 15,000 , వ్యవసాయ కూలీలకు రూ 12,000, ఆటో కార్మికులకు రూ 12,000, వృద్ధులకు రూ 4000 పెన్షన్, వికలాంగులకు రూ 6000 పెన్షన్, మహిళలకు రూ 2500, తులం బంగారం, దళిత బంధు పథకం ప్రతి నియోజక వర్గానికి రెండో విడత దళిత బంధు లబ్ధిదారులకు 15 లక్షలు అమలు చేయాలని, కాలేజీ అమ్మయిల కి స్కూటీలు, నిరుద్యోగ భృతి విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా పోలీసులు ముందస్తు అరెస్టు చేసిన వారి లో హుజూర్ నగర్ బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లం కొండ అమర్ గౌడ్, నియో జక వర్గ యూత్ అధ్యక్షులు ములకలపల్లి రాంబాబు, సిపిఎం నాయకులు పల్లె వెంకటరెడ్డి శీలం శీను పోసన బోయిన హుస్సేన్ బిజెపి పట్టణ అధ్య క్షుడు అంబల్ల నరేష్, సోషల్ మీడియా సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు న్నారు

# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి వాసవి వనిత క్లబ్‌ల సన్మానం



నేరేడుచర్ల 30 మార్చి (ప్రభాతవార్త) నేరేడుచర్లలో ఇటీవల నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని శనివారం రాత్రి స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో వాసవి వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పత్రికల్లో ప్రచురించడం వల్ల సేవా కార్యక్రమాల పెంపొంది సమాజాభివృద్ధికి దోహదపడడం అభినందనీయమన్నారు, చేపట్టిన సేవా కార్యక్రమాలను పత్రికల్లో ప్రచురితం కావడం వలన మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడానికి ప్రోత్సహిస్తున్నారని తెలిపారు, పాత్రికేయులు సమాజంలోని సమస్యలను వెలికి తీసి పరిష్కారానికి మార్గదర్శక వెలుతున్నారని కొనియాడారు,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు టి ఎన్ స్వామి, ప్రధాన కార్యదర్శి బుడిగ శంకర్, కోశాధికారి సట్టు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు అలక సైదిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈగ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు చామకూరి వీరయ్య, గుంజ రవీందర్, సహాయ కార్యదర్శులు యారవ సురేష్, దేవులపల్లి శంకరాచారి, తునికిపాటి బాలకృష్ణ, ముఖ్య సలహాదారు దు పర్వతం పరమేష్, కార్యవర్గ సభ్యులు కొణతం అనిల్ రెడ్డి రావిరాల యుగంధర్ లను శాలువాలతో జ్ఞాపకలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా ఆరోగ్య శిబిరాల ఇన్ చార్జి రాచకొండ శ్రీనివాసరావు, అమ్మకు గౌరవం జిల్లా ఇన్ చార్జి కందిబండ శ్రీనివాసరావు, జిల్లా కమ్యూనిటీ ఇన్ చార్జి కందిబండ వాసంతి, డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనరసింహారావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు ఈగ శ్రీనివాసరావు, వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణె జ్యోతి, మాజీ అధ్యక్షులు ఊటుకూరి నటరాజ్, మురారి శెట్టి రమేష్, గుండా సత్యనారాయణ, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, మా శెట్టి సైదయ్య, జూలూరి అశోక్, చిత్తనూరి సత్యనారాయణ, తడకమళ్ల పరమేశం, నీల రామ్మూర్తి, పోతుగంటి సత్యనారాయణ, చందా

# సంప్రదాయ సిద్ధంగా తెలుగు సంవత్సరాది ఉగాది



నేరేడుచర్ల మార్చి 30 (ప్రభాతవార్త) నేరేడుచర్ల పట్టణము మండలంలో తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను ఆదివారం అత్యంత సంప్రదాయ సిద్ధంగా జరుపుకున్నారు, ఉగాది పర్వదిన సందర్భంగా గృహాలలో నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక పూజలు చేశారు కొత్త చింతపండు బెల్లం వేప పువ్వు అరటిపండు మామిడికాయ తదితర షడ్రుచులతో తయారుచేసిన ఉగాది పచ్చడిని సేవించారు, ఆయా వ్యాపార సంస్థల్లో నూతన ఖాతా పుస్తకాలను ఏర్పాటు చేసుకున్నారు,స్థానిక శ్రీ కోదండ రామాలయంలో వేద పండితులు మొలుగు శ్రీనివాసచార్యులు, ఆలయ పూజారి ఉపేంద్ర శర్మ, అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో గ్రామ పురోహితులు వేద పండితులు నెమ్మానివెంకటరమణ, ఆలయ పూజారి ఉగ్గడండి శివప్రసాద్ శర్మల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణాన్ని నిర్వహించారు శ్రీ విశ్వావసు సంవత్సరంలో రాజకీయ, వ్యాపార వ్యవహారాలు వర్షపాతం పంటల సాగు ఆయ వ్యక్తుల రాశు ల వారీగా ఆదాయ వ్యయాలు రాజపూజ్యం అవమానాలు తదితరాలను ప్రజలకు వివరించారు, పంచాంగ శ్రవణానికి వచ్చిన భక్తులకు ఆలయాల కమిటీ చైర్మన్ లు కొణతం సత్యనారాయణ రెడ్డి,రాచకొండ రామ కోటేశ్వరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు,ఈ పూజా కార్యక్రమాలలో రాచకొండ నాగ మాధవరావు, పులిజాల వెంకటరమణరావు, రాగిరెడ్డి గోపాల్ రెడ్డి, దొండపాటి అప్పిరెడ్డి, భువనగిరి అంజయ్య,రాచకొండ విజయలక్ష్మి, నీల శ్రీనివాసరావు, చిత్తనూరి సత్యనారాయణ, రాచకొండ శ్రీనివాసరావు, ఉప్పల కృపాకర్, యడవల్లి వెంకటరెడ్డి, గొల్ల సుధాకర్, తడకమల్ల పరమేశం, నిమ్మగడ్డ సుబ్బారావు, గుండా సత్యనారాయణ, మా శెట్టి సైదయ్య,తాటికొండ సత్యనారాయణ రెడ్డి, తేరాల వెంకటేశ్వర్లు, కొణతం సీతారాంరెడ్డి, చింతకుంట్ల శ్రీనివాస్, జెట్టి వెంకన్న, మర్రు శ్రీనివాసరావు, యర్రంశెట్టి సత్యనారాయణ బాల వెంకటేశ్వర్లు, ఇంజమూరి రాములు, పారేపల్లి గాంధీ, బిక్షమా రెడ్డి, తాటికొండ శ్రీనివాస్ రెడ్డి, దులిపాల ధనంజయ నాయుడు, రామస్వామి, డాక్టర్ పోలవరపు బెనర్జీ, పోలవరపు దుర్గాప్రసాద్, పూర్ణ చంద్ర రెడ్డి, బట్టు మధు, కొప్పుల రంగారెడ్డి, కొత్త లక్ష్మణ్, నోములమల్లేశం, మోహన్, కర్రి సూరిబాబు, దేవరశెట్టి సత్యనారాయణ, కట్టా వెంకటరెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, కొణతం నాగిరెడ్డి, సరికొప్పుల నాగేశ్వరరావు, నాగండ్ల వెంకటేశ్వరరావు, వెంపటి వెంకన్న, బొడ్డుపల్లి సుందరయ్య,పి రాంబాబు, రమణ, వీరవల్లి వెంకటేశ్వర్లు, తాటికొండ నర్సిరెడ్డి, కట్టా వెంకటరెడ్డి, ఈగ శ్రీనివాసరావు, చల్ల ప్రభాకర్ రెడ్డి, కట్ట జార్జి రెడ్డి, పైడిమర్రి వాసు, శంకర్ రెడ్డి, వీరవల్లి కోటేశ్వరరావు, తుమ్మలూరి సైదిరెడ్డి, మా శెట్టిలక్ష్మయ్య, కందిబండ శ్రీనివాసరావు, కొణతం విజయలక్ష్మి, నాగులపాటి వనజ, పులిజాల రంగనాయకమ్మ, పానుగోటి శోభ, తడక మళ్ల అరుణ, గొళ్ల సద్గుణతదితరులు పాల్గొన్నారు

# ఎల్ఆర్ఎస్ లో ఏర్పడే సాంకేతిక సమస్యలు పరిష్కరించండి

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త: ఎల్ ఆర్ ఎస్ లో ఏర్పడే సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని నగర మేయర్ గుండు సుధారాణి టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు.ఈ నెల 30, 31 తేదీల్లో సెలవులు ఉన్నప్పటికీ బల్దియా పరిధిలో ఏర్పాటుచేసిన 10 ఎల్ ఆర్ ఎస్ హెల్ప్ డెస్క్ లు, పనిచేస్తాయని, ఎల్ ఆర్ ఎస్ 25 శాతం రిబేట్ తో కేవలం 2 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని, సెలవు రోజుల్లో కూడా హెల్ప్ డెస్క్ లో సందేహాలు నివృత్తి చేసుకొని ఆన్లైన్ ద్వారా రుసుము చెల్లింపు లుప్లాట్ల క్రమబద్దీకరణ చేసుకోవాలని మేయర్ కోరారు.భూమి క్రమబద్దీకరణ కోసం పలువురు దరఖాస్తు చేసుకున్న నేపథ్యం లో వారి సమస్యల నివృత్తికి బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో లో టౌన్ ప్లానింగ్ అధికారులతో ఏర్పాటు శనివారం మేయర్ పరిశీలించారు.




# విద్యతోనే విద్యార్థులకు విజయం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: విద్యార్థులకు నైతిక విలువలతో పాటు విద్య చాలా అవసరమని, విద్య ద్వారా విజయాలను నమోదు చేయడమే కాకుండా జీవితంలో సుస్థిరమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం "ఆనందోత్సవ్" పేరుతో ఏర్పాటు చేసినటువంటి ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో మాట్లాడుతూ విద్యార్థులందరూ లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని తల్లిదండ్రులను సంతృప్తి పరచాలన్నారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు గత 35 సంవత్సరాలుగా విద్యారంగానికి ఎనలేని సేవలు చేయడమే కాకుండా ఎంతో మంది విద్యార్థులకు అత్యుత్తమ భవిష్యత్తును అందించి విద్యారంగానికి దిక్సూచిగా నిలిచిందన్నారు. విద్యార్థులకున్న వనరులను కల్పిస్తూ వారిని వివిధ పోటీ పరీక్షలలో, ప్రతిభ పాటవ పోటీలలో అగ్రగామిగా నిలుపుతున్నామని చెప్పారు. తల్లిదండ్రులు కూడా ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకొని విజయం వైపు అడుగుల వేపించే బాధ్యత నిర్వర్తించి సమాజాభివృద్ధికి చేయూత నివ్వాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల సంబరం అంబరాన్నంటాయి. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేద ముస్లిం కుటుంబానికి ఆర్థిక సహాయంనేరేడుచర్ల మార్చి 30 ప్రభాతవార్త రంజాన్ పండగ సందర్భంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 6 వవార్డుకు చెందిన నిరుపేదషేక్ సైదా కుటుంబానికి పట్టణ బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో 2 వేల



రూపాయలను అందజేశారు, ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రంజాన్ పండుగకు తో ఫా రద్దు చేయడం వలన రంజాన్ పండుగను జరుపుకోలేని పరిస్థితిలో ఉన్నారని తెలిపారుఈకార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు సైదులు పట్టణ పార్టీ మైనార్టీ అధ్యక్షులు హుస్సేన్ మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయ బాబు బి ఆర్ ఎస్ నాయకులు ఇనుపాల పిచ్చిరెడ్డి ఇంజమూరి రాజేష్ రాపోలు నవీన్ , చిట్యాల శ్రీను మరు శ్రీను దొండపాటి భిక్షమారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్ట్



నేరేడుచర్ల మార్చి 30 ప్రభాతవార్త హుజూర్ నగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఆదివారం నేరేడుచర్ల పోలీసులు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, బి ఆర్ ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులను చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని , ప్రజా సమస్యల కోసం పోరాడుతున్న వారిని అరెస్టు చేయడం సమంజసం కాదని అన్నారు, సమస్యలను పరిష్కరించాలని నాయకులను అరెస్టు చేసి ఉద్యమాలను ఆపలేరన్నారు, అరెస్టు అయినవారిలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వాసపల్లయ్య, టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పి వై ఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, బిఆర్ఎస్ నాయకులు రాపోల్ నవీన్ ఇంజమూరి రాజేష్ చిట్యాల శ్రీను లు ఉన్నారు

## ఘనంగా పంచాంగ శ్రవణ మహోత్సవం

*నల్లబెల్లి, మార్చి 30, ప్రభాతవార్త*



ఉగాధి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని అన్ని గ్రామాలలో ఆయా దేవాలయాల ప్రాంగణంలో పంచాంగ శ్రవణ పటన కార్యక్రమం ఘనంగా నిర్వహించుకున్నారు. విశ్వవసునామ సంవత్సర పంచాంగ శ్రవణంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని తమ ఆదాయ వ్యయాలను, రాజ్యపూజ్యం, అవమానానికి సంబందించి పురోహితుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఈ ఏడు వ్యవసాయం, వృత్తి వ్యాపారాలు రాశుల విధంగా ఏవిధంగా ఉన్నాయో అడిగి తెలుసుకొని ఒకరికొకరు స్నేహపూర్వక వాతావరణంలో అలాయ్‌బలాయ్ కార్యక్రమాన్ని చేపట్టి ఉగాధి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మొత్తంగా మండలంలోని ఉగాధి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి.

## శివకేశవ ఆలయాల్లో పోటెత్తిన భక్తజనం

### -అంబరాన్ని అంటిన ఉగాధి పండుగ సంబరాలు

*నల్లబెల్లి, మార్చి 30, ప్రభాతవార్త*



మండలంలోని అన్ని గ్రామాలలో ఉగాధి పర్వదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరుగగా మండలంలోని ఆయా శివాలయాలు కేశవాలయాల్లో వేకువ జామునుండే దర్శనానికి భక్తులు పోటెత్తడంతో దేవాలయాలు మహారంజకంగా మారాయి. మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయంలో వేకువజామునుండే సుప్రభతాత సేవ తోరణ బంధం, దేవతామూర్తులకు ప్రత్యేక అలంకరణలు చేసి అనంతరం ప్రసాదవితరణతో పాటు ఉగాధి పచ్చడిని భక్తులకు అందజేశారు. శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో దేవతామూర్తులకు ప్రత్యేక అలంకరణలు చేయడంతో పాటు భక్తులకు సౌకర్యాలను ఏర్పాటు చేసి భక్తుల చేతనే ఉగాధి పచ్చడిని ఏర్పాటు చేయించారు. తోరణబందము, ఆంజనేయస్వామి పతాకావిష్కరణ కార్యక్రమం చేపట్టి ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పూజరులు కొండా కృష్ణస్వామి, పెందోట మురళిమోహనచారి, తదితర గ్రామాల పురోహితులు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.


## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి

*నర్సంపేట, మార్చి 30, ప్రభాతవార్త*

భారతీయ జనతా పార్టీ కార్యకర్త ఆకులతండవాసి బొయిని రాకేష్ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని వెళ్లి బోయిని రాకేష్ ప్రార్ధివ దేహాన్ని చూసి శోకతప్త హృదయాలతో డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి కంటతడి పెట్టుకున్నారు. అనంతరం రాకేష్ ప్రార్ధివ దేహానికి పూలమాల వేసి ఘన నివళ్లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, రూరల్ మండల అధ్యక్షులు తునుగుల అంబేద్కర్, బిజెపి వరంగల్ జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్‌రెడ్డి, దుంకదువ్వ రంజిత్, సోషల్‌మీడియా ఇంచార్జి కేసరి సాంబరాజు, యువ మోర్చ జిల్లా నాయకులు కొంకిస విగ్నేష్‌గౌడ్, జులూరు మనీష్‌గౌడ్, రూరల్ మండల నాయకులు తాళ్లపెల్లి రాము, బట్టు మదన్, సన్నిహితులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనం గా ఉగాది వేడుకలు...



*ఆలేరు మార్చి 30 ప్రభాతవార్త*

శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు పురస్కరించుకొని ఆదివారం ఆలేరు మున్సిపల్ 6 వ వార్డు బహదూర్ పేట లో ఉగాది వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద కురుమ వస్పరి అయిలయ్య, పూజారి కుళ్ళ సత్తయ్య కురుమల కుల దైవం బీరప్ప దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పచ్చడి తయారు చేసి కురుమ సంఘం ఆవరణం లో పంపణి చెశారు. ఈ కార్యక్రమం లో వస్పరి నర్సయ్య, జెట్టా సత్యనారాయణ, కుళ్ళ భాస్కర్, వెంకటేష్ వస్పరి భాస్కర్, శ్రీకాంత్, ఇక్కిరి శ్రీనివాస్, కుళ్ళ ప్రవీణ్, మధు, ధీరజ్, బీదని మహేష్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన అశోక్ గౌడ్



*రాజపేట, మార్చి 30 ప్రభాతవార్త*

రాజపేట మండల కేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం కూడలి వద్ద ఆదివారం జై శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను ప్రారంభించారు. రాజపేట మండల కేంద్రంలోని ప్రజలకు, వివిధ పనుల నిమిత్తం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, బాటసారులు రాజపేటకు వచ్చిన సమయంలో దాహార్తి తీర్చేందుకు జైశ్రీరామ్ ఫౌండేషన్ వారు ఏర్పాటుచేసిన చలివేంద్రం ఉపయోగపడుతుందని, వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి శ్రీనివాస్, చెలమనపల్లి లక్ష్మణ్ ,మెడిశెట్టి సత్యనారాయణ, జెన్న సిద్ధులు, చిగుళ్ల బీరయ్య, సంఘం మధు, బిర్రు సురేష్, కోయ ఉపేందర్, అంకతి భాస్కర్, కోయ మధు, గుర్రం శ్రవణ్, సంగం వేణుగోపాల్, పొన్న సంతోష్, ది డ్డి సత్తయ్య, సకినాల చిరంజీవి, కొన్నె విజయ్, కాకళ్ల సిద్ధులు, నగపూరి పుల్లయ్య, అనిల్ పాల్గొన్నారు. జైశ్రీరామ్ ఫౌండేషన్ వారు చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ప్రజలకు నూతన విశ్వాస నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలను ఊట్కూరు అశోక్ గౌడ్ తెలిపారు.

## మానవత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

### అనారోగ్య బాధితునికి రూ. 50,000 ఆర్థిక సాయం

*మహాదేవపూర్, మార్చి 30, ప్రభాతవార్త*



మహాదే వపూర్ మండల కేంద్రానికి చెందిన తిప్పిర రవీందర్ ఈ నెల 28న హైదరాబాద్ లోని మినిస్టర్ కోటర్స్ కు తన యొక్క అనారోగ్య సమస్య గురించి సహాయం కోసం హాస్పిటల్ ట్రీట్మెంట్ కు సహాయర్థం వెళ్లగా అనుకోకుండా సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కలవడంతో తనకు ఉన్న ఆరోగ్య సమస్య చెప్పగా వెంటనే స్పందించి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 50000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. జగ్గారెడ్డి కి నేను ఎంతో రుణపడి ఉంటానని ఈ ఉగాది పర్వదిననా అతని కుటుంబానికి అంత శుభం జరగాలని కోరుకుంటున్నాను అని రవీందర్ తెలిపారు.

## శ్రీ గంగాదేవి ఆలయంలో పంచాంగ శ్రవణం

*మహాదేవపూర్ మార్చి 30, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ గంగాదేవి ఆలయంలో తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకుడు తిరునగిరి నిషాంత్ భక్తులకు విశ్వావసు నామ సంవత్సర శుభ, ఆ శుభ ఫలితాల పంచాంగంను భక్తులకు వివరించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు వారి రాశులను బట్టి ఉగాది పంచాంగ ఫలితాలను వివరించారు. ఉగాది రోజున గ్రామస్థులు ముందుగా గోదావరి స్నానలు ఆచరించి పూజలు చేసారు. మండల కేంద్రంలో ఉగాది వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యాదగిరి గుట్ట



వార్త

## ఎంపీటీసీ నిధులతో పంప్ సెట్టు కొనుగోలు

*రాజపేట, మార్చి 30 ప్రభాతవార్త*



రేణికుంట గ్రామంలో ఎంపీటీసీ బొద్దుల మోనిక నగేష్ కుమార్ ఎంపీటీసీ నిధులు రెండు లక్షల రూపాయలతో మంచినీటి సౌకర్యం కల్పించుటకు ఆదివారం నూతన పంప్ సెట్ కొనుగోలు చేసి కొత్త కాలనీ కి నీరు అందించారు. పద్మశాలి కాలనీ 8 వ వార్డులో బోరు కు మరమ్మత్తులు చేసి తాగునీరు అందించారు. వేసవి ని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు అవసరమైన పనులను వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు పనులు ప్రారంభించామని మోనిక నగేష్ కుమార్ తెలిపారు. రేణికుంట, నర్సాపూర్ రాజపేట మండల ప్రజలకు విశ్వవసునామ తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

## ఆలయంలో ప్రత్యేక పూజలు



*రాజాపేట, మార్చి 30 ప్రభాతవా ర్త*

రఘునాథపురం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు రఘునాథపురం ఆర్యవైశ్య సంఘం జనరల్ సెక్రెటరీ ఉప్పల రమేష్ ధర్మపత్ని సంధ్యారాణి దంపతులు పెళ్లి రోజు సందర్భంగా శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు సౌమిత్రి రఘునాథచార్యులు ఈ దంపతుల సిల్వర్ జూబ్లీ 25 వసంతాల పెళ్లిరోజు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అ దంపతులు భక్తులకు ప్రసాద వితరణ చేశారు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు

## మంకీ బాత్ వీక్షిస్తున్న బిజెపి నాయకులు..

*ఆలేరు మార్చి 30 ప్రభాతవార్త*

ఆలేరు మండలం సాయి గూడెం గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాన్ కి బాత్ కార్యక్రమాన్ని ఆదివారం బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు బైరి మహేందర్ గౌడ్ అధ్యర్యంలో టీవీ ని వీక్షి ంచారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ వార్డు మెంబర్ బైరి. నర్సయ్య గౌడ్ కుందే. గణేష్, కొండ. రాజిరెడ్డి, , లవన్ కుమార్, గ్యార. రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది పండుగ



*తుర్కపల్లి, మార్చి 30 ప్రభాత వార్త*

త్తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఆదివారం ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని అన్ని గ్రామాల్లో విశ్వవసు నామ సంవత్సర పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగు నూతన సంవత్సరం సందర్భంగా ప్రతి ఇంట్లో షడ్రుచులతో పచ్చడను తయారుచేసి పండుగను జరుపుకున్నారూ ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందిస్తా

## సన్న బియ్యంతో పాటు ఇందిరమ్మ అభయ హస్తం
## గ్రామస్తులతో డిప్యూటీ సీఎం ఆత్మీయ పలకరింపులు

**మధిర(ఎర్రుపాలెం) మార్చి 30 ప్రభాతవార్త**

రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ పరిధిలోని



ఎర్రుపాలెం మండలం మాచవరం, గుంటుపల్లి గోపవరం, ఎర్రుపాలెం గ్రామాలలో ఆయన ఉగాది వేడుకలను గ్రామస్తులతో కలిసి పంచుకున్నారు. కాచవరం గ్రామానికి చేరుకున్న ఆయనకు పార్టీ శ్రేణులు ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు కేసు నరసమ్మ ను ఆమె ఇంటికి వెళ్లి పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ప్రజలతో సమావేశమైన ఆయన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రైతు భరోసా డబ్బులు ఖాతాల్లో పడ్డాయా...మీ అందరికీ జీరో బిల్లులు వస్తున్నాయా..వంట గ్యాస్ సబ్సిడీ డబ్బులు పడుతున్నాయా అంటూ ప్రభుత్వ



అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల హామీల లో భాగంగా గృహజ్యోతి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న క్రమంలో. 200 యూనిట్ల లోపు విద్యుత్తు వాడుతున్న గృహ వినియోగదారులకు జీరో బిల్ వస్తున్నదన్నారు. వీరికి సంబంధించిన డబ్బులను ప్రతినెల ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లిస్తున్నదన్నారు. ఈ పథకం ద్వారా 90!! వరకు గృహాలు లబ్ధి పొందుతున్నామని గ్రామస్తులు డిప్యూటీ సీఎంకు తెలిపారు., గత ప్రభుత్వంలో కంటే మన ప్రభుత్వం విద్యుత్తు సరఫరా చాలా నాణ్యతగా ఇస్తున్నదని రైతులు పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం కింద వంటగ్యాస్ సిలిండర్ ప్రభుత్వం 500 రూపాయలకే ఇస్తుందని, సబ్సిడీ డబ్బులు మీ బ్యాంకు ఖాతాలో పడుతున్నాయా అని మహిళలను ఆరా తీశారు. గ్రామంలో 90 మంది కుటుంబాలకు వంట గ్యాస్ సబ్సిడీ డబ్బులు వస్తాయని మహిళలు ఆయనకు తెలిపారు. పొదుపు సంఘం లో ఉన్న మహిళలకు ఇందిరమ్మ డైరీ పథకంలో సబ్సిడీపై గేదెలను ఇస్తామని భట్టి విక్రమార్క మహిళలకు తెలిపారు . కాచవరం గ్రామంలో రేషన్ షాపు లేనందున లక్ష్మాపురం గ్రామానికి వెళ్లి తెచ్చుకోవడం ఇబ్బందిగా ఉందని గ్రామంలోనే రేషన్ దుకాణాన్ని ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. కొంతమంది మహిళలు తమకు ఇల్లు లేవని ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి అయ్యిందని గ్రామంలో ఇంటి స్థలం ఉండి ఇల్లు లేనటువంటి వారికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ కమిటీలు పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి జాబితాను పంపించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలతో పాటు ఎన్నికల హామీలు భాగంగా ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడం



జరుగుతుందని భట్టి విక్రమార్క అన్నారు. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, రానున్న రోజుల్లో రేషన్ షాపుల ద్వారా నిత్యావసర వస్తువులను ఇందిరమ్మ అభయహస్తం కింద పంపిణీ చేసేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఉగాది పర్వదినం నాడు నియోజకవర్గ ప్రజల తో కలవడం ఆత్మీయంగా కలవడం ఆనందంగా ఉన్నదని డిప్యూటీ సీఎం ప్రజలతో నాయకులతో అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి, వేజెండ్ల సాయి, భాషతోపాటు ఆయా గ్రామాల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# భట్టిని చూసి చెమర్చిన వృద్ధురాలి కళ్ళు

## ఆలింగనం చేసుకుని ఆత్మీయంగా పలకరించిన డిప్యూటీ సీఎం

**ఎర్రుపాలెం మార్చి 30 ప్రభాతవార్త**

ఉగాది పర్వదినం నాడు ఎర్రుపాలెం మండలం కాచవరం గ్రామానికి వచ్చి తన ఇంటికి వచ్చిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ను చూసి వృద్ధురాలైన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు కేసు నరసమ్మ భావోద్వేగానికి గురి అయింది. భట్టి విక్రమార్క అంటే ఎనలేని అభిమానం కలిగిన ఆమె భావోద్వేగంతో మాట్లాడుతూఎన్నో రోజులుగా నిన్ను చూడాలని ఆశతో ఉన్నాను... ఎండలు మండుతుండడంతో ప్రాణం బాగుండడం లేదు.. నిన్ను చూస్తానో.. చూడనో అనుకున్నా. నెల రోజుల నుంచి నిన్ను చూడాలని ప్రాణం కొట్టుకుంటున్నది. అంటూ తన అభిమానాన్ని చాటుకుంది. సార్ వస్తే నా ఇంటికి తీసుకు రమ్మని మన నాయకులకు చెప్పాను. పండుగ రోజున నన్ను చూడడానికి నా ఇంటికి వచ్చి పలకరించినవ్. నాకు చాలా ఆనందంగా ఉంది అంటూ ఆమె ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను ఆలింగనం చేసుకుని ఆనంద భాష్పాలు



రాల్చింది. తనను ఆలింగనం చేసుకున్న ఆమెను. ..నరసమ్మ గారు ఎలా ఉన్నారు? బాగున్నావా? ఆరోగ్యం ఎట్లా ఉంది అంటూ ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు, ఆరోగ్య పరిస్థితి గురించి డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రజలతో కలిసి ఆయన మాట్లాడారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అపార్ట్మెంట్లో భారీ అగ్నిప్రమాదం

**క్రైమ్ ఖమ్మం మార్చి 30 ప్రభాతవార్త :**

ఉగాది పండుగ విషాదాన్ని మిగిల్చింది, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగింది, ఖమ్మం నగరంలోని బురాన్ పురం రవీంద్రనాథ్ ఠాగూర్ పిన్ని టవర్స్ అపార్ట్మెంట్లో ఆదివారం మంటలు చెల రేగాయి, ఈ ప్లాట్లో మూడో అంతస్తులో నివసిస్తున్న ప్లాట్ యజమాని కోపూరు సత్తిరెడ్డి ఈ మేరకు ప్రమాదం చోటు చేసుకున్న వివరాలను పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరగడంతో భారీ ఎత్తున నష్టపోయినట్లు పేర్కొన్నాడు, ఉగాది పండగ కావడంతో పూజ గదిలో దీపం పెట్టడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు, అపార్ట్మెంట్లో ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో సమీపంలో ఉన్న మరో ప్లాట్ యజమానులు వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు, అక్కడ చేరుకున్న ఆ శాఖ అధికారులు సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు, ఈ ప్లాట్ కొత్తది కావడంతో ప్లాట్ యజమాని ఎవరు కూడా అందులో ఉండడం లేదు, ప్లాట్ లోని అగ్నిప్రమాదంలో ఫర్నిచర్ కబోర్డ్ లు సీలింగ్ ఫ్యాన్లు గోడలు మొత్తం మంటల్లో పూర్తిగా ధ్వంసం అయ్యాయి, ఈ ప్రమాదంలో సుమారు 50 లక్షల మేరకు నష్టం వాటిల్లిందని తెలిపారు, ఫైర్ సిబ్బంది రెస్క్యూటీ మ్బృందం సమయ



స్ఫూర్తితో వ్యవహరించారు, మంటలు వ్యాపించిన సమయంలో దట్టమైన పొగ కమ్ముకోవడంతో అపార్ట్మెంట్లోని ప్లాట్లోని సామాగ్రి లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు, ప్రాణ నష్టం జరగనప్పటికీ ఆ ప్రాంతంలో నివసిస్తున్న వాసులు ఊపిరి పీల్చుకున్నారు, రెస్క్యూ ఆపరేషన్ పోలీస్ శాఖ అగ్నిమాపక శాఖ బృందం సంయుక్తంగా మంటలను అదుపు చేయడంలో కీలకంగా వ్యవహరించారు, బాధితుడు సత్తిరెడ్డి ఆదివారం రాత్రి ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ బొమ్మెర బాలకృష్ణకు ఫిర్యాదు చేశారు

# గ్రూప్ I ఫలితాల్లో సత్తా చాటిన రాహుల్

## ఆరు సంవత్సరాల శ్రమ ఫలించింది
## ఆ కుటుంబంలో ఉగాది సంబరాలు





**తల్లాడ, మార్చి 30, ప్రభాతవార్త**

ఆరు సంవత్సరాల కఠోర శ్రమ, తల్లిదండ్రుల ప్రోత్సాహం వెరశి ఆదివారం ఆ కుటుంబంలో ఉగాది పండుగ సందడి నెలకొంది. ఆదివారం పిజి, పిఎస్ఈ గ్రూప్ 1 ఫలితాలు ప్రభుత్వం వెల్లడించగా 467.5 మార్కులు సాధించగా మల్టీ జోన్‌లో 115వ ర్యాంక్, రాష్ట్ర వ్యాప్తంగా 232వ ర్యాంక్ సాధించడంతో ఆర్డిఓ లేదా డిఎస్పి ఉద్యోగం పొందే అవకాశం స్పష్టంగా ఉంది.

తల్లాడకు చెందిన చింతా రాహుల్ 1 నుండి 4 వరకు యూనివర్సల్ విద్యాలయంలో, 5 నుండి 10వ తరగతి వరకు కేంద్రీయ విశ్వ విద్యాలయంలో, ఇంటర్ హైదరాబాద్, బీటెక్ మల్లారెడ్డి కళాశాలలో పూర్తి చేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం రాగా తల్లిదండ్రులు చింతా రాజు, చంద్రకళలు తమ కుమారుడి తెలివితేటలు గమనించి ఢిల్లీలోని వాజీరామ్ రవి వద్ద శిక్షణ నిమిత్తం చేర్పించారు. తండ్రి రాజు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ ఏన్కూరు మండలంలో పీఆర్‌టీయూ అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. ఎప్పటికప్పుడు కుమారుడికి సలహాలు ఇస్తూ కుమారుడిని ఉన్నత స్థానంలో చూడటం కోసం చేసిన శ్రమ ఫలించడంతో ఆ కుటుంబంలో ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. మొదటి నుండి రాహుల్ చదువులో ముందుండే వారు. రాహుల్ తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడు కాకముందు ఓ దినపత్రికలో జర్నలిస్టుగా పనిచేశారు.

**తన కోరిక నెరవేరింది :: తండ్రి రాజు భావోద్వేగం**

తన కుమారుడిని ఉన్నత ఉద్యోగంలో చూడాలనే కోరిక ఉగాది నాడు నెరవేరిందని రాహుల్ తండ్రి రాజు ప్రభాతవార్తతో అన్నారు. తన తండ్రి పోస్ట్‌మాస్టర్‌గా పనిచేసి పదవీ విరమణ సమయంలో తాను ఎస్‌జిటి ఉపాధ్యాయుడిగా ఎంపిక కాగా నేను ఐదు నెలల్లో పదవీ విరమణ చేయనుండగా నా కుమారుడికి ఉన్నత ఉద్యోగం రానుందని తన తల్లిదండ్రులు జీవించి ఉన్నట్లయితే ఎంతో సంతోషించే వారని రాజు భావోద్వేగానికి లోనయ్యారు. రాహుల్ ఫోన్‌కు ఎంపికైన విషయం తెలియడంతో పలువురు రాజు కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఇదిలా ఉండగా మండలంలో మరో ఇద్దరికి కూడా గ్రూప్ 1 పోస్ట్ దక్కే అవకాశం ఉంది.

# జక్కంపూడి కుటుంబంతో గడిపిన తుమ్మల



**తల్లాడ, మార్చి 30, ప్రభాతవార్త**

జక్కంపూడి కుటుంబానికి రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి పూర్తి అండదండలు అందిస్తామని ప్రకటన చేయడంతో పాటు వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులతో గడపటాన్ని చూస్తే జక్కంపూడిపై తుమ్మలకు ఎంత అభిమానం ఉందో అర్థమౌతోంది.

జక్కంపూడి విగ్రహావిష్కరణకు అనుకున్న సమయానికి ముందే బిల్లుపాడు చేరుకోవడంతో పాటు ఇద్దరికున్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేయడంతో పాటు తన చివరి కోరిక అయిన పెద్ద కుమారుడు కిషోర్‌కు పూర్తి దండలు అందిస్తానని తండ్రికి మాట ఇచ్చిన విషయం విగ్రహావిష్కరణలో వెల్లడించడంతో పాటు ఇంటికి వెళ్ళి తల్లిదండ్రులు లేని లోటును తుమ్మల కుటుంబ సభ్యులతో గడిపి ఈ ఆరు నెలలో కాలంలో ఉన్న యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జక్కంపూడి కుమారులతో పాటు జక్కంపూడి చెల్లెళ్ళు, తమ్ముడితో కూడా తుమ్మల ఆప్యాయంగా మాట్లాడుతూ వారితో కలిసి భోజనం చేశారు. జక్కంపూడి లేని లోటును తీర్చలేనని తన వంతు సహకారం మాత్రం కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ఘనంగా ఉగాది వేడుకలు-పంచాగ శ్రవణం



*నేలకొండపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:*
శ్రీవిశ్వావసు నామ సంవత్సరం ఉగాది పర్వదినోత్సవంను పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి లోని వివిధ





దేవాలయాలలోను, మండల బిఆర్ఎస్ పార్టీ కార్యలయంలోను ఉగాది పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్దానిక పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, కార్యదర్శి కొత్త వేణుబాబు ఆధ్వర్యంలో కోనేరు ఆంజనేయస్వామి దేవాలయం నందు గ్రామ పురోహితులు పంతంగి పవన్‌కుమార్‌శర్మ పంచాంగ శ్రవణం చేసారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్, కార్యదర్శి యర్రా నాగేశ్వరరావు, కోశాధికారి మాటూరి సుబ్రమణ్యం, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు గెల్లా జగన్‌మోహన్‌రావు, కొత్త రమేష్, అప్పన ధనుంజయరావు, మందడపు మురళీకృష్ణ, వంగవీటి నాగేశ్వరరావు, కందిమళ్ళ హరిబాబు, దేవరశెట్టి లక్ష్మణరావు, మేళ్ళచెరువు సర్వేశ్వరరావు, బోనగిరి రామశేషయ్య, రాయపూడి శ్రీనివాసరావు, గెల్లా వెంకటేశ్వరరావు, దోసపాటి అచ్యుతరామయ్య, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, గెల్లా కృష్ణారావు, గెల్లా రామ్మోహన్‌రావు, కొప్పు కృష్ణమూర్తి, గెల్లా జనార్ధన్‌రావు, అయ్యప్ప శ్రీను, కనమర్లపూడి శ్రీధర్, షరాబు పవన్‌కుమార్, కొత్త క్రాంతి కిరణ్, అప్పన కార్తీక్, మాజీ ఎంపిటిసి మెంబర్‌లు రేగూరి వాసవి, దోసపాటి కల్పన, మేళ్ళచెరువు అరుణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్ధ, ప్రసాదాలు అందచేసారు. అలాగే, భక్తరామదాసు ధ్యాన మందిరం నందు అర్చకులు సౌమిత్రి రమేష్ పంచాంగ శ్రవణం చేసారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు విద్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, సభ్యులు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవిప్రసాదు, వాసం లక్ష్మయ్య, మన్నె కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అంతేకాక, శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం నందు ఆదేవాలయం అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యులు పంచాంగ శ్రవణం చేసారు. ఈ కార్యక్రమంలో శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ కనమర్లపూడి రమేష్, పాలకమండలి సభ్యులు అనంతు సత్యనారాయణ, రాంబాబు, సీతారాములు, దేవదాయశాఖ జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీకళ్యాణి, పలువురు భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, స్దానిక మండల బిఆర్ఎస్ పార్టీ కార్యలయం నందు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో వేదపండితులు పంచాంగ శ్రవణం చేసి వేద ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, గొలుసు రవి, ఎండి వాజిద్, కమదన ప్రవీణ్, అనగాని నర్సింహారావు, బట్టపోతుల ప్రకాశం, సిరికొండ రమేష్, పగిడకత్తుల రాంబాబు, కొండా కనకప్రసాదు, కాటూరి ప్రసాదు, దాసరి ఉదయ్, లింగం యలమంద, కాసాని వెంకటేష్, ఖమ్మం కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## రామానుజవరంలో ఉగాది సంబరాలు

*తల్లాడ, మార్చి 30, ప్రభాతవార్త*



మండల పరిధిలోని రామానుజవరం గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా ఓ చిన్నారి తన తాతయ్య చిత్రపటానికి పూజలు నిర్వహించింది. తన తాతయ్య యన్నం సత్యనారాయణరెడ్డి మృతిచెందగా ఆయన చిత్రపటానికి మనుమరాలు యన్నం సత్య ఉద్వీత, యన్నం సీతమ్మ ఉగాది పండుగ నాడు పూజలు నిర్వహించి చిత్రపటానికి పూజలు నిర్వహించారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం




*కూసుమంచి, మార్చి 30 (ప్రభాతవార్త) :*
మండలంలోని జీళ్ళచెరువు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి సీనియర్ జర్నలిస్ట్ పెండ్ర అంజయ్య ఆర్థిక చేయూత అందించారు. ఇటీవల గుంజా ఆనంద్ మహేష్ అనే యువకుడు గ్యాస్ట్రో సమస్యతో అకస్మాత్తుగా మరణించారు. నిరుపేద కుటుంబం కావడం, కుటుంబానికి ఆధారమైన ఆ యువకుడు చనిపోవడంతో ఆ కుటుంబం దశదినకర్మ చేసేందుకు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పెండ్ర అంజయ్య ఆ యువకుడు ఇంటికి వెళ్ళి వారిని పరామర్శించారు. అనంతరం ఆర్థికసహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీటీసీ కాసాని వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపగాని వీరబాబు, కత్తి శ్యామ్, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, గ్రామస్తులు వల్లెపు సంగయ్య, వల్లెపు గోపయ్య, రాజు, వెంకట్రావు, గోపి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో పూజలు - పంచాంగం చెప్పిన అర్చకులు..



*కూసుమంచి, మార్చి 30 (ప్రభాతవార్త) :*
తెలుగు సంవత్సరాది పర్వదినం సందర్భంగా కూసుమంచి మండలంలో ఆదివారం ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి ఆరగించారు. కూసుమంచి రామాలయంలో ఆలయ అర్చకులు శేషగిరి శర్మ పంచాంగ శ్రవణం



చేశారు. ఈ ఏడాది వర్షాలకు ఇబ్బంది లేదని పంటలు సంవృద్ధిగా పండుతాయని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు. ఆలయాల్లో పంచాంగ శ్రవణం..ఉగాది పండుగ పురస్కరించుకుని మండలంలోని ఆయా ప్రధాన ఆలయాల్లో పూజారులు తెలుగు నూతన సంవత్సరం సందర్భంగా పంచాంగం భవిష్యవాణి చెప్పారు. కూసుమంచి గ్రామంలోని రామాలయంలో శేషగిరి శర్మ, జీళ్ళచెరువు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో చిలకమర్రి సీతారామానుజచార్యులు, జనార్ధన్ చార్యులు, జీళ్ళచెరువు రామాలయంలో ముదుంబ శ్రీమన్నారాయణ, సాయి, చిలకమర్రి స్వామినాథ్, కిష్టాపురంలో రంగబాలాజీ, నాయకన్ గూడెం లో శ్రీధర్ భట్టార్, పెరికసింగారంలో అన్ని దేవాలయాల్లో దేవాలయ ప్రధాన అర్చకులు పంచాంగం శ్రవణం చదివి వినిపించారు.

## రంగం బంజర్‌లో చలి వేంద్రం ప్రారంభం

*తల్లాడ, మార్చి 30, ప్రభాతవార్త*



మండల పరిధిలోని రంగం బంజర గ్రామ పంచాయితీ పరిధిలో ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం చలి వేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సగుర్తి రామారావు, దేవరపల్లి శ్రీనివాసరావు, పాగలపాటి నరసింహారావు, గ్రామ సెక్రటరీ తోట పానకాలు, దేవరపల్లి రాజేష్, బొగ్గుల అంజిరెడ్డి, పగడాల లచ్చిరెడ్డి, ధర్మసోత్ దశరథ్ నాయక్, కిరణ్, తాటి అప్పారావు, రవీందర్‌రెడ్డి, కోట పానకాలు, కృష్ణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, నాగరాజు, పిచ్చయ్య, గణేష్, రంగా, యూత్ పాల్గొన్నారు.

## సైనిక్ పాఠశాల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఆజాద్ ప్రభంజనం



*కూసుమంచి, మార్చి 30 (ప్రభాతవార్త) :*
సైనిక్ పాఠశాల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో కూసుమంచిలోని అజాద్ కోచింగ్ సెంటర్, విజ్ఞాన్ విజన్ పాఠశాల ప్రభంజనం సృష్టించింది. . సైనిక్ పాఠశాల, బ్యాక్ లాగ్ గురుకుల ఫలితాలలో రాష్ట్రస్తాయి లో 3వ ర్యాంకును ఆజాద్ కోచింగ్ సెంటర్, విజ్ఞాన్ విజన్ పాఠశాల సాధించింది. ఐతగాని కుషాల్ రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకును సాధించగా, పాఠశాల కరస్పాండెంట్, ఇంచార్జ్, ఉపాధ్యాయులు అభినందించారు. 10మంది విద్యార్థులకు మంచి ర్యాంకులు వచ్చాయి. పాఠశాల కరెస్పాండంట్ ఎండీ.కలీం, ప్రిన్సిపాల్ అజాహరుద్దీన్ మహమ్మద్, ఇంచార్జ్ జానీ పాఠశాల అవరణంలో సంబరాలు చేశారు. నవోదయ విద్యాలయాల 6వ తరగతి ప్రవేశ పరీక్షా ఫలితాలలో విజ్ఞాన విజన్ పాఠశాల విద్యార్థులు 14 మంది సీట్లు సాధించడం అభినందనీయమన్నారు. ఇది ఉపాధ్యాయ బృందం సమిష్టి కృషిగా చైర్మన్ జానిమియా మహమ్మద్ కొనియాడారు. వచ్చే విద్యాసంవత్సరానికి లాంగ్ టర్మ్ కోచింగ్ ప్రారంభం అయినట్లుగా ప్రిన్సిపాల్ తెలియజేసారు. కార్యక్రమంలో డైరెక్టర్, అబ్దుల్ ఆజాద్, సబిహా అంజూమ్, ఇంచార్జ్ ఉదయ్, సమతా, ఉపాధ్యాయులు కోటేశ్వర్ రావు, మాధవి, అపర్ణ, శోభ, వెంకన్న, నిహర్ష, పాల్గొన్నారు.

## ధాన్యం కొలుగోలు కేంద్రం ప్రారంభం

*కూసుమంచి, మార్చి 30 (ప్రభాతవార్త) :*



కూసుమంచి మండల పరిధిలోని జక్కేపల్లి గ్రామంలో ఆదివారం వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ అధ్యక్షుడు నల్లబోలు చంద్రారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నల్లబోలు చంద్రారెడ్డి, సొసైటీ సీఓ వీరారెడ్డి, సొసైటీ డైరెక్టర్, గ్రామస్తులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

*ఖమ్మం రూరల్ ప్రభాత వార్త :*



రంజాన్ పండుగ సందర్భంగా ఆదివారం ఖమ్మం జిల్లా గ్రానైట్ అండ్ మార్క్ అసోసియేషన్ సెక్రటరీ రంజాన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపవిత్ర మాసం ముస్లిం సోదరుల పవిత్ర మాసమైన రంజాన్ పండుగ కు ముస్లిం సోదరులకు కఠినమైన ఉపవాస దీక్షను చేపట్టి ఆ అల్లాను మనస్ఫూర్తిగా స్మరిస్తారన్నారు.నెల రోజులు ఉపవాస ప్రార్థనలు చేస్తూ దేశం సుభిక్షంగా ఉండాలని ప్రజలందరూ కూడా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ అల్లాను ప్రార్థిస్తూ ఉపవాస దీక్ష చేసిన ఖమ్మం జిల్లా ముస్లిం మైనార్టీ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### సుధీర్ బాబు రాచకొండ కమిషనర్

భువనగిరి రూరల్ మహర్షి 30 (ప్రభాతవార్త):

తెలుగు వారి నూతన సంవత్సరాది ప్రారంభ ఉగాది పండుగ పురస్కరించుకొని ఆదివారం ప్రజలకు రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముస్లింలు భారీ సంఖ్యలో పాల్గొనే సామూహిక ప్రార్థనల వంటి కార్యక్రమాల బందోబస్తు సమయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అన్ని ప్రముఖ మసీదుల ప్రాంగణాల్లో వాహనాల నంబర్ ప్లేట్లు, ఒరిజినల్ పేపర్ల దానికి నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.



అవసరమైన ప్రదేశాల్లో బాంబు తనిఖీ బృందాల ద్వారా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. వారి ఆదేశాల మేరకు ఆదివారం భువనగిరి స్టేషన్, యాదగిరిగుట్ట పై, మరియు వివిధ రద్దీ ప్రదేశాలలో భువనగిరి బృందం, సరూర్ నగర్ దర్గా, ఉప్పల్ మునిసిపల్ గ్రౌండ్, బాలాపూర్ దర్గా వంటి పలు ప్రాంతాల్లో ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా యాంటీ సబోటేజ్ చెక్ టీమ్, డాగ్ తో అధికారులు తనిఖీలు నిర్వహించారు.

## వెంకిర్యాల ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

బీబీనగర్, మార్చి 30 (ప్రభాతవార్త




:మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి గార్లపాటి సురేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోపాటు, నైతిక విలువలు, వినయ విధేయతలు కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మారుతున్న విద్యార్థుల మనస్తత్వాలను జాగృతి పరిచయ దిశగా సెలబ్రేషన్స్ నిర్వహించామని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఈ క్రమంలో చదువు పాటలు సాంస్కృతిక కళలో విద్యార్థులు సాధించిన విజయాలపై వార్షిక నివేదికను ప్రవేశపెట్టారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మంజుల బాయి, ఉపాధ్యాయులు రమేష్, ఆల్వ భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు

## ఘనంగా గుంటి సోమలింగేశ్వర స్వామి వార్షికోత్సవ వేడుకలు

బీబీనగర్, మార్చి 30 (ప్రభాతవార్త



: మండలంలోని రహీంఖాన్ గూడ గ్రామ పరిధిలోని శ్రీ గుంటి సోమలింగేశ్వర స్వామి వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శివ పార్వతుల కళ్యాణ వేడుకలు గ్రామ పురోహితులు మాడుగుల శ్రీనివాస్ శర్మ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్ని స్వామి వారని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, సభ్యులు పబ్బాల నర్సమ్మ ఎల్లయ్య, మంగమ్మ బిక్షపతి, ప్రమీల సత్తయ్య, లలిత ధానయ్య, రేణుక బాలనర్సింహా, పబ్బాల బాలరాజు, కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లిఖార్జునకు రవీంద్రభారతిలో ఘనంగా ఉగాది పురస్కారం

జమ్మికుంట/హుజురాబాద్, (ప్రభాతవార్త):



తెలుగు ప్రజల పవిత్ర పర్వదినమైన ఉగాది పండుగను పురస్కరించుకుని ఆదివారం రాష్ట్రరాజధాని హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో మా ఊరి పురోహితుడు.. కొమురవెల్లి మల్లిఖార్జున స్వామి ప్రధాన అర్చకులైన మహదేవుని మల్లిఖార్జునకు రాష్ట్ర ప్రభుత్వ దేవాదేయ, ధర్మదయ శాఖ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజ రామఅయ్యర్, కమీషనర్ శ్రీధర్‌ల చేతుల మీదుగా మల్లిఖార్జున్‌ను ఘనంగా సత్కరించి, శాలువాలతో సత్కరించి మెమెంటోను అందజేసారు. ఒకనాటి మా ఊరి అల్లుడు.. పురోహితుడైన మల్లిఖార్జునకు అత్యున్నత పురస్కారం రావడం పట్ల కరీంనగర్ జిల్లా వీణవంక మండలం ఘన్ముక్కుల గ్రామస్తులు హర్షద్వనాలు వ్యక్తం చేస్తున్నారు. మల్లిఖార్జున్ మూడు దశాబ్దాలుగా కొమురవెల్లి మల్లిఖార్జున స్వామి ఆలయంలో సేవలందిస్తూ, ఆలయ అభివృద్దికి అన్ని వర్గాల ప్రజల సహాకారంతో

రాష్ట్ర ప్రభుత్వ సహాకారంతో అంచలంచెలుగా ఆలయ అభివృద్దికి కృషి చేసిన మల్లిఖార్జున్, ప్రస్తుతం ఆలయ ప్రధాన అర్చకుడిగా కొనసాగుతున్నాడు. 1996 నుండి వంశపారంపర్య అర్చకుడిగా విధుల్లో చేరిన మల్లిఖార్జున్ దేవాదయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అర్చక ప్రవేశ, వర, ప్రవర, పరిక్షల్లో అత్యంత ప్రతిభ కనబర్చి ఉత్తీర్ణులయ్యారు. ఆ తర్వాత 2010లో ముఖ్య అర్చకుడిగా 2013లో ఉప ప్రధాన అర్చకుడిగా పదోన్నతులు పొందారు. 2020లో మల్లిఖార్జున్ ప్రధాన అర్చకుడిగా నియామకమయ్యాడు. అప్పటి నుండి కొమురవెల్లి మల్లిఖార్జున స్వామి దేవస్థానంలో ప్రతియేట జరిగి, ఉత్సవాలు, ప్రత్యేక ఉత్సవాలు, వార్షికోత్సవాలు ఆయన ఆధ్వర్యంలోనే అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ, ప్రభుత్వానికి ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చారు. 2018లో మహాకుంభాభిషేకం, 2023లో రేణుక ఎల్లమ్మ ఉత్సవాల్లో మల్లిఖార్జున్ ప్రధాన పాత్ర పోషించారు. కొమురవెల్లి దేవాలయం దినదిన ప్రవర్ధమానం అవుతూ, రాష్ట్రంలో ప్రముఖ దేవలయాల సరసన చేర్చిన ఘనత మల్లిఖార్జున్‌కే దక్కిందని దేవాదయ శాఖ అధికారులు కొమురవెల్లి ప్రాంత ప్రజలు హుజురాబాద్ ప్రాంత ఘన్ముక్కులకు చెందిన ఈ ప్రాంత ప్రజలు గొప్పగా కొనియాడుతున్నారు. ఉగాది పురస్కారం అందుకున్న మల్లిఖార్జున్‌కు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్, హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌లు అభినందనలు తెలిపారు.

## గ్రూప్ 1లో 61వ ర్యాంక్ సాధించిన సాల్వేరు సాయి

రామన్నపేట, మార్చి 30 (ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ అత్యున్నత స్థాయి గ్రూపు 1 ఉద్యోగాలకు సంబంధించిన పరీక్ష ఫలితాలు ఆదివారం విడుదల చేశారు. గ్రూప్ వన్ ఫలితాలలో రామన్నపేట పట్టణానికి చెందిన సాల్వేరు సత్యనారాయణ కుమారుడు సాల్వేరు సాయిచరణ్ 61వ (ఎం జడ్ 2)ర్యాంకు సాధించారు. సాయిచరణ్ కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఏసిక్ (కార్మిక రాజ్య బీమా సంస్థ) లో సోషల్ సెక్యూరిటీ ఆఫీసర్ (ఇన్స్పెక్టర్) గా 6 సంవత్సరాలుగా పని చేస్తూ, గత అక్టోబర్ లో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిన డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ గెజిటెడ్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు సాధించారు. ప్రస్తుతం గ్రూప్ 1 లో 61 వ ర్యాంక్ సాధించి రాష్ట్ర అత్యున్నత స్థాయి ఉద్యోగాన్ని సాధించారు. దీనితో మొత్తం 10 ప్రభుత్వ పోస్టులు సాధించిన ఘనత సాల్వేరు సాయిచరణ్ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా చరణ్ తల్లిదండ్రులు,మిత్రులు, బంధువులు అభినందనలు తెలియజేశారు.

## జాతర పాట విడుదల

వీణవంక, (ప్రభాత వార్త):



వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో గ్రామ దేవతలతో పాటు బొడ్రాయి వేడుకలు విజయ వంతంగా పూర్తి కావడంతో అదే గ్రామానికి చెందిన అమ్మ ప్రొడక్షన్ దర్శకుడు జి.ఎస్ గౌతం కృష్ణ బొడ్రాయి పండుగ సందర్భంగా బేతిగల్ జాతర పాట అందించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆ గ్రామ శివాలయంలో అదే గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ చొప్పరి తిరుపతి గ్రామస్థులతో సమక్షంలో పాట ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి తో పాటు గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామానికి చెందిన దర్శకుడు గ్రామంలో జరిగిన పండుగను ఒక్క పాటలో చూపించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ ఆయ్యా గారు, నర్సింహచార్యులు, వేణు అయ్యగారు, నవీన్ శర్మ, సీనియర్ జర్నలిస్ట్ పాపారావు, మాజీ సర్పంచులు సారయ్య, సంపత్ రావు, శ్రీధర్ రావు, శ్రీనివాస్ తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు ఉగాది రంజాన్ శుభాకాంక్షలు

మాడుగులపల్లి, మార్చి 30(ప్రభాత వార్త



తెలుగు వారు, తెలుగు కాలమని ప్రకారం జరుపుకునే పండుగ శ్రీ విశ్వ వసునామా ఉగాది శుభాకాంక్షలు, ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య. హిందువులు, ముస్లిం సోదరులు, సోదర భావం తో మెలగాలని వారి వారి పండుగలను ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆలయాల్లో పంచాంగ శ్రవణం

వీణవంక, (ప్రభాత వార్త):

వీణవంక మండలం కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ విశ్వావసు ఉగాది తెలుగు సంవత్సరాదిని పురస్కరించుకొని ప్రముఖ వేద పండితుడు జగదీశ్వర శర్మ రాబడి, వ్యయాలపై అదే విధంగా పోతిరెడ్డిపల్లి రామాలయంలో, చల్లూరు వేణుగోపాల స్వామి ఆలయంలో, బేతిగల్ గ్రామంలో వేణు , శ్రీధర్ శర్మ తో అన్ని గ్రామాల్లో పూజారులు, పండితులు శ్రవణ పంచాంగం ఆయా గ్రామలవాసులకు చదివి వినిపించారు.

## మన్ కీ బాత్ గొప్ప కార్యక్రమం

జమ్మికుంట టౌన్, (ప్రభాత వార్త):

దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొనే మన్ కి బాత్ గొప్ప కార్యక్రమం అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలోని 165 వ బూత్ (హౌసింగ్ బోర్డ్ కాలనీ)లో సంపత్ రావు బూత్ శ్రేణులతో కలిసి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశ ప్రధాని అయిన తర్వాత దేశంలో ఉండే అనేక రకాల విషయాలను ప్రజలకు తెలియజేయడం కోసం మన్ కీ బాత్ (మనసులో మాట) కార్యక్రమాన్ని 2014 అక్టోబర్ 3 వ తేదీన ప్రారంభించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు జీడి మల్లేష్, పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, మేదరి సంఘం జిల్లా అధ్యక్షుడు మదిరే రవీందర్, బిజెపి నాయకులు మోడం రాజు, బూరుగుపల్లి రాము, ఉడుగుల మహేందర్, 165వ బూత్ నాయకులు కొలను సంతోష్ రెడ్డి, భాషబోయిన కొమురయ్య, పసునూటి శివ, ముంజల సాయి, సతీష్, మంగ పురుషోత్తం, తోడేటి వంశీ, శ్రివర్ధి ప్రవీణ్, మేడిపల్లి రమేష్, మసాడి లింగారావు, గోనె రమేష్, గంద్ర రాజు, లింగంపల్లి దేవేందర్, న్యాత రాజు, రేనుకుంట్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకం చారిత్రాత్మక ఘట్టం

## పేదవాళ్లకు పట్టెడన్నం పెట్టడమే ప్రభుత్వ లక్ష్యం

## ఈ పథకంతో దళారుల దోపిడీకి కళ్లెం మా సంకల్పమే...... మా బలం.... ప్రజల ఆశీస్సులు ఉంటే పదేళ్లు మనదే



**హుజూర్నగర్ (గరిడేపల్లి), హుజూర్నగర్ రూరల్, మార్చి 30, ప్రభాతవార్త :**

దేశ చరిత్రలోనే సన్న బియ్యం పథకం ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం అభ్యంతం ఉద్వేగం...... ఉత్తేజం.... మధ్య ప్రజల కేరింతలు హర్షద్వానాల మధ్య కొనసాగింది. ఉగాది పండుగ రోజు పేదవాళ్లకు సన్న బియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని హుజూర్నగర్ కేంద్రంగా ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ పథకం పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కృషితో సుదీర్ఘంగా చర్చించి పేదలకు సన్నబియ్యం అందించాలన్న పట్టుదలతో ఈరోజు ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పేందుకు గర్వంగా ఉందన్నారు. సన్న బియ్యం పథకం అమలుతో మిల్లర్లు నిర్వహించి మాఫియా.... దళారుల దోపిడీకి కళ్లెం వేసినట్లు అవుతుంది అన్నారు. దేశంలోనే సన్న బియ్యం అధికంగా పండించే రాష్ట్రంగా అగ్రగామిగా తెలంగాణ నిలిచిందని తెలిపారు. ఈ ప్రాంత రైతులు పండించిన ధాన్యం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కోట్ల మంది ప్రజలకు పట్టెడు అన్నాన్ని అందించే అవకాశం లభించిందన్నారు. ఈ గొప్పతనం అంతా ఈ ప్రాంత రైతులకి దక్కుతుందన్నారు. మా సంకల్పమే మా బలమని ప్రజల ఆశీస్సులు ఉంటే పదేళ్లు రాజ్యం మనదేనని అన్నారు. కృష్ణపట్టే ప్రాంతం ఉమ్మడి నల్లగొండ జిల్లా పోరాటాల ఖిల్లా గా పేరు ఉందని తెలంగాణ రాష్ట్రంలో ఈ ప్రాంతానికి ఒక చరిత్ర ఉందని ఆయన గుర్తు చేశారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, బొమ్మగాని ధర్మ బిక్షం, రావి నారాయణరెడ్డి లాంటి మహానుభావులు ఎంతోమంది భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల బానిస సంకెళ్ల విముక్తి కోసం అనేక పోరాటాలు చేసిన గడ్డ ఈ నల్లగొండ జిల్లా అని ఆయన పోరాటయోధులందరినీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ ప్రాంతం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని ఈ జన సముద్రాన్ని చూస్తే తెలుస్తుందన్నారు. రోటి క కపడ మఖాన్ అనే నినాదంతో ఆనాడు పేదలకు భూములు పంచిన ఘనత ఇందిరమ్మకే దక్కిందన్నారు. అమ్మ పాత్ర పోషించి ఆహార భద్రత చట్టం చేసిన ఘనత సోనియాగాంధీకి దక్కుతుందన్నారు. 80 వేల పుస్తకాలు చదివినాడు వరి వేస్తే ఉరి అన్నాడు పేదలకు సన్న బియ్యం ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. వరి వేస్తే ఉరి అన్నాడు ఫామ్ హౌస్ లో వెయ్యి ఎకరాల్లో వరి ఎలా పండించారని, వాటిని క్వింటా 4000 రూపాయలకు సీడ్స్ కంపెనీలకు అమ్మిన విషయం వాస్తవం కాదా అని ఎద్దేవా చేశారు. మూడు లక్షల ఎకరాలకు నీ ం ు





అందించే ఎస్ఎల్బీసీ పథకాన్ని కెసిఆర్ ప్రభుత్వం కక్షపూరితంగా నిరక్ష ్యం చేసిందని విమర్శించారు. 10 సంవత్సరాల పాలనలో కేవలం ఒక్క కిలోమీటర్ కూడా నిర్మించలేకపోయారని తెలిపారు. ఓట్ల మీద, సీట్ల మీద ధ్యాస ఉండే కెసిఆర్ కు ప్రజల మీద ధ్యాసే ఉండదని అన్నారు. లక్షల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం నేడు కూలిపోయిందని, మూడేళ్లలో లక్ష కోట్లు ఖర్చు చేసి కట్టిన కాళేశ్వరం కూలిపోవడం ప్రపంచంలో ఎనిమిదో వింతగా ఆయన వర్ణించారు. 2006లో జడ్పిటిసిగా ఉన్న నేను 2025లో ముఖ్యమంత్రి అయినం అంటే మా సంకల్ప బలం ప్రజల ఆశీస్సులతోనే సాధ్యమైంది అన్నారు. అదే సంకల్ప బలంతో మున్ముందు ప్రజల ఆశీస్సులతో ప్రజాపాలనను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసి తీరుతామన్నారు. ఎన్ని కోట్లు ఖర్చయినా సన్న బియ్యం పండించే రైతుకు 500 బోనస్ ఇచ్చే విషయంలో వెనక్కి తగ్గేదే లేదన్నారు. 25 లక్షల 96 వేల మందికి రుణమాఫీ చేసిన ఘనత మా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. త్వరలోనే రైతు భరోసా కూడా పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి విన్నపం మేరకు హుజూర్నగర్ లో అగ్రికల్చర్ కళాశాల ను మంజూరు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. దీంతోపాటు కోదాడ నియోజకవర్గంలో నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు అందించే సన్న బియ్యం పథకం గా ఆయన అభివర్ణించారు. రాష్ట్రంలో 85!! ప్రజలకు సన్న బియ్యం పథకం అమలవుతుందన్నారు. రాష్ట్రంలో 90 లక్షల రేషన్ కార్డులు ద్వారా రెండు కోట్ల 80 లక్షల మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు. రేషన్ షాపుల ద్వారా పదివేల 660 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్న ఫలితం తగ్గటం లేదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పేద ప్రజలకు సన్న బియ్యం పథకం అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. తాను పార్లమెంటు సభ్యునిగా ఉన్న సమయంలో పార్లమెంటులో అనేకసార్లు రేషన్ బియ్యం ద్వారా ప్రజాధనం దుర్వినియోగం అవుతుందన్న విషయాన్ని సభ దృష్టికి తీసుకువచ్చినప్పటికీ ఎవరూ పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేదలకు సన్న బియ్యం పథకం అమలు చేయాలని ఉద్దేశాన్ని సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి ఈ పథకాన్ని రూపొందించినట్లు ఆయన వివరించారు. త్వరలో రాష్ట్రంలో అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులను అందజేస్తామని తెలిపారు. రాష్ట్రంలో అదనంగా మూడు లక్షల రేషన్ కార్డులను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. వీటి ద్వారా 30 లక్షల మందికి ప్రయోజనం చేకూరనున్నట్లు తెలిపారు. బహిరంగ సభకు కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల నుంచి స్వచ్ఛందంగా ప్రజలు తరలిరావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంతోమంది కార్యకర్తలను ఇబ్బందులు పాలు చేసిందని వాటన్నిటిని మర్చిపోలేదని కార్యకర్తకు అన్యాయం జరుగుతే సహించేది లేదని ప్రతి కారం తీర్చుకుంటామని హెచ్చరించారు. కొత్తగా అందించే రేషన్ కార్డులు మూడు రంగులతో అందిస్తామని, దారిద్య రేఖకు ఎగువ ఉన్న వారికి ఆకుపచ్చ కార్డులను అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మొదట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రామస్వామి గట్టు వద్ద నిర్మించిన 2 వేల 164 ఇళ్లను ఆయన పరిశీలించారు. అనంతరం బహిరంగ సభ వేదికపై సన్న బియ్యం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. దళిత, గిరిజన, మైనారిటీ, బలహీన వర్గాలకు చెందిన పదిమంది మహిళలకు సన్నబియ్యం అందజేశారు. కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, దుద్దిల్ల శ్రీధర్ బాబు, సిఎస్ శాంతకుమారి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ చౌహాన్,కోదాడ శాసనసభ్యులు ఉత్తం పద్మావతి, ఉమ్మడి నల్లగొండ జిల్లా శాసనసభ్యులు పలువురు ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సంవత్సరాది ఉగాది సంబరాలు ఆలయంలో పంచాంగ శ్రవణం

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 30**

శ్రీ విశ్వావసు నామ తెలుగు సంవత్సరాది ఉగాది సంబరాలు పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.పట్టణ ప్రజలు ఉగాది సందర్భంగా ఉదయం నుండే స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజార్చనలు నిర్వహించి రానున్న సంవత్సరం అందరి జీవితాలలో ఆనందాన్ని నింపాలని కోరుకున్నారు.సాయంకాలం స్వామి వారి సన్నిధిలో నార్కట్‌పల్లి మండల ధూపదీప నైవేద్య అర్చకసంఘం కన్వీనర్ స్థానిక ఆంజనేయ స్వామి ఆలయ ప్రధానార్చకులు గుండెపూడి జానకిరామశర్మ పంచాంగ శ్రవణం చేశారు.పట్టణ, మండల, జిల్లాకు సంబంధించిన రాశి ఫలాలతో పాటు ఆలయాల, వ్యక్తిగత రాశి ఫలాలను వివరించి అవసరమైన జాగ్రత్తలను తెలిపారు.ప్రతి ఒక్కరూ దైవ చింతన, ఆలయాల అభివృద్ధికి తోడ్పడితే తమ రాశులలోని దోషాల ప్రభావం కొంతవరకు తగ్గించవ్చని సూచించారు.అనంతరం ఆనవాయితీ ప్రకారం కవి సమ్మేళణం నిర్వహించారు.పట్టణ కేంద్రానికి చెందిన చొక్కోళ్ళ పుష్పగిరి తన కవితతో అందరినీ అలరించారు.ఆలయ నూతన చైర్మన్ దోసపాటి ప్రసాద్ మరియు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ఉత్సవాల నిర్వహణకు తగిన ఏర్పాట్లను చేశారు.మాజి చైర్మన్ పసునూరి పాండురంగయ్య కవులను నాయకులను శాలువాలతో సన్మానించారు.కార్యక్రమంలో అర్చకులు కారంపూడి కృష్ణమాచారి, వెంకటాచారి, ఉత్తరపల్లి నర్సింహ్మాచారి,మాజి జడ్‌పిటి దూదిమెట్ల సత్తయ్య, మాజి ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి,కమిటి సభ్యులు, పట్టణ ప్రముఖులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

